
అభ్యుదయం

RNI: TEL TEL /2019/12836

The Pride of Telugu national daily



Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో
నియోజక వర్గాల వారిగా
విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263
ఆంధ్రప్రదేశ్ :- 9885426263

పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ బుధవారం 28-10- 2026 సంపుటి : 6 సంచిక : 253 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00

గంటకు 20 కిలోమీటర్ల వేగంతో దూసుకొస్తున్న అర్నబ్ తుపాను..



- బంగాళాఖాతంలో తీవ్ర తుపాను.. తీరంవైపు వేగంగా కదలిక
- గంటకు 20 కి.మీ వేగంతో అర్నబ్ తుపాను.. రేపు తీరం దాటే అవకాశం
- ఏపీ తీరానికి తుపాను ముప్పు.. బాపట్ల--విశాఖ మధ్య తీరం దాటే ఛాన్స్
- యానాం వద్ద తీరాన్ని తాకే సూచనలు..
- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక
- తుపాను తీరం దాటే వేళ బలమైన ఈదురుగాలులు.. గంటకు 150 కి.మీ వేగంతో వీచే అవకాశం

అర్నబ్ విపత్తుని సమర్థంగా ఎదుర్కోవాలి

- ప్రాణ నష్టం జరగకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలి
- విద్యుత్, రహదారులు, తాగునీటి సరఫరా పునరుద్ధరణకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలి
- ఒక్క ప్రాణం కూడా పోకుండా చర్యలు తీసుకోవాలి
- తుపాను ముప్పు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చాలి
- విద్యుత్, వైద్య, తాగునీటి సేవలకు అంతరాయం లేకుండా చూడాలి
- అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు



యాసంగి వరి సాగు వద్దు..

రైతులకు మంత్రి పొంగులేటి కీలక సూచన

- ఎల్‌నినోపై కేంద్ర సాయం కోరే అంశంపై చర్చ.. రేపు అఖిలపక్ష సమావేశం
- . ఉమ్మడి మెదక్ జిల్లా అధికారులతో మంత్రుల సమీక్ష.. పలు అంశాలపై చర్చ
- వార్తలో పెట్టడానికి ముఖ్యమైన సబ్‌హెడ్డింగ్స్:
- ప్రాజెక్టుల్లో తగ్గుతున్న నీటిమట్టాలు
- రెండో పంటకు నీరివ్వలేమన్న పొంగులేటి
- తాగునీరు, విద్యుత్ కొరతపై ఆందోళన
- ఎల్‌నినోపై కేంద్ర సాయానికి అఖిలపక్ష భేటీ
- వరి సాగు చేయొద్దని రైతులకు సూచన

తగ్గుతున్న ప్రాజెక్టుల నీటిమట్టాలు.. తాగునీరు, విద్యుత్ కొరతపై ఆందోళన
రెండో పంటకు సాగునీరు ఇవ్వలేం.. స్పష్టం చేసిన రాష్ట్ర ప్రభుత్వం
4. ఎల్‌నినో ప్రభావంతో నీటి కష్టాలు.. అప్రమత్తంగా ఉండాలని సూచన
5. రైతులు వరి సాగు చేయొద్దు.. యాసంగి పంటపై మంత్రుల హెచ్చరిక



సంగారెడ్డి, అభ్యుదయం


: యాసంగి పంటకు సాగునీరు, కరెంట్ సరఫరా చేయలేమని మంత్ర పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టంచేశారు. మంగళవారం సంగారెడ్డి జిల్లాకు వచ్చిన మంత్రి పొంగులేటి ఉమ్మడి మెదక్ జిల్లా కలెక్టర్లు, అధికారులతో జడ్పీ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించగా మంత్రులు దామోదర రాజనర్సింహా, వివేక్ పాల్గొన్నారు. భూముల రీ సర్వే, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి తదితర అంశాలపై సమీక్షించారు. సమావేశం అనంతరం

మిగతా 2లో

ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే తెలంగాణలో కరువు పరిస్థితులు

కాంగ్రెస్ పాలనలో కరువు కోరల్లో తెలంగాణ.. రేవంత్ రెగ్యులర్ కాదు.. రెన్యువల్ సీఎం
కేసీఆర్ తిరిగి వస్తేనే రాష్ట్రం మళ్లీ గట్టెక్కుతది.. 11న నిర్మల్‌లో భారీ బహిరంగ సభ
పదేండ్ల పాటు మంత్రి పదవిని అనుభవించి అధికారం పోగానే పార్టీ వీడిన ఇంద్రకరణ్‌రెడ్డి
అవకాశవాదులు పోయినా, పోరాటవాదులే బలం : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
బీఆర్ఎస్‌లో చేరిన నిర్మల్ బీజేపీ, కాంగ్రెస్ నేతలకు కండువాలు కప్పి ఆహ్వానించిన రామన్న

1. కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో కరువు పరిస్థితులు.. కేటీఆర్ విమర్శలు
2. సాగునీరు, విద్యుత్ కొరతతో రైతుల ఇబ్బందులు.. ప్రభుత్వంపై ఆగ్రహం
3. నదుల్లో నీళ్లున్నా సాగుకు అందించడం లేదు.. రేవంత్ సర్కార్‌పై ఆరోపణలు
4. ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదు.. ప్రభుత్వ వైఫల్యమే కారణమన్న కేటీఆర్
5. కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షం.. గత ప్రభుత్వ పథకాలను గుర్తుచేసిన కేటీఆర్
6. మూడు నెలల్లో హామీలన్నీ అమలు చేస్తామన్నారు.. మూడేండ్లయినా నెరవేర్చలేదని విమర్శ



హైదరాబాద్, అభ్యుదయం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసమర్థ పాలన, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే తెలంగాణలో కరువు పరిస్థితులు నెలకొన్నయని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదని, రేవంత్ తన వైఫల్యాలతో ప్రజల నెత్తిన రుద్దిన కరువని నిప్పులు చెరిగారు.

- మిగతా 2లో పేజీలో

సాయం వద్దు..


మీరు సీఎం కావాలంటూ బాలుడి మనసులో మాట



- బాలుడు అఖిల్ కోరిక నెరవేర్చిన మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి
- కేటీఆర్‌తో సెల్ఫీ దిగి ఆనందం వ్యక్తం చేసిన అఖిల్
- టీవీలో చూసిన నేతను ప్రత్యక్షంగా కలవడంతో బాలుడి ఆనందం
- వైద్య సహాయం సహా ఏ సాయం కావాలన్నా చేస్తానన్న కేటీఆర్
- నాకు ఏమీ వద్దు సార్.. మీరు ముఖ్యమంత్రి కావాలన్న అఖిల్
- బాలుడి మాటలకు సంతోషం వ్యక్తం చేసిన కేటీఆర్
- కుటుంబ సభ్యుల కోరిక మేరకు హైదరాబాద్‌కు అఖిల్
- బాలుడి ముచ్చట తీర్చిన కందాల ఉపేందర్‌రెడ్డి
- ప్రత్యేకంగా ఆకట్టుకునే ఉపశీర్షికలు
- కేటీఆర్‌ను కలవాలన్న చిన్నారి కల సాకారం

మిగతా 2లో

ఆర్నబ్ తుఫానుతో భారీ వర్షాలకు ఆస్కారం



- ప్రజల ప్రాణరక్షణే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యం
- తుపాను ఎదుర్కొనేందుకు పూర్తిస్థాయిలో యంత్రాంగం సిద్ధం
- ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలకు డ్రోన్ల వినియోగం
- భారీ వర్షాలు, వరదలపై నిరంతర పర్యవేక్షణ
- తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సీఎం చంద్రబాబు
- ప్రజలు ఇళ్లు, తుపాను షెల్టర్లలో సురక్షితంగా ఉండాలి
- ప్రభుత్వం జారీ చేసే సూచనలు పాటించాలి
- ప్రభావిత ప్రాంతాల్లో ప్రయాణాలు వాయిదా వేసుకోవాలి
- సీఎం చంద్రబాబు

మిగతా 2లో

అమరావతి,అభ్యుదయం ఆర్నబ్ తుఫాను తీవ్రత దృష్టిలో ఉంచుకుని ప్రజలు ప్రభుత్వ సూచనలు పాటిస్తూ సురక్షితంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. తుఫాను ప్రభావంతో శ్రీకాకుళం నుంచి కృష్ణా జిల్లా వరకూ మోస్తారు నుంచి భారీ వర్షాలకు ఆస్కారం ఉందని.. తీరప్రాంతాల్లో భారీ



ఆర్టీజీఎస్‌తో 2,259 అంబులెన్సుల అనుసంధానం

- వైద్య సిబ్బందికి సెలవుల రద్దు
- 1,050 వైద్య బృందాల ఏర్పాటు
- 8,441 అత్యవసర పడకలు సిద్ధం
- ప్రభావిత మండలాలపై ప్రత్యేక దృష్టి
- అర్నబ్ తుపాను హెచ్చరికల ఆధారంగా అప్రమత్తం
- వైద్య, ఆరోగ్య శాఖ సన్నద్ధతపై మంత్రి సత్యకుమార్ యాదవ్

2లో

యాసంగి వరి సాగు వద్దు.. రైతులకు మంత్రి పొంగులేటి కీలక సూచన

ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా ఎల్ నినో ప్రభావం ఉందని, దీనిపై ప్రతిపక్షాలు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఎల్ నినోపై కేంద్రంను ఎలాంటి సహాయం కోరాలి అనేది చర్చించేందుకు బుధవారం అఖిలపక్షంతో సమావేశం నిర్వహించనున్నట్టు చెప్పారు. ప్రాజెక్టుల్లో నీటి మట్టాలు తగ్గుతున్నందున రాష్ట్రంలో తాగునీరు, కరెంటు కొరత పెరిగే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు వరి సాగు చేయవద్దని, ప్రభుత్వం రెండో పంటకు నీరు ఇవ్వలేదని తెలిపారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు వేదికపై కుర్చీలు వేయని అధికారులు

సమీక్షా సమావేశం వేదికపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు కుర్చీలు వేయకపోవడంతో ఎమ్మెల్యేలు సునీతారెడ్డి, చింతా ప్రభాకర్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, మాణిక్‌రావు అధికారులతోపాటు కుర్చీల్లో ఆసీనులయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి స్పందిస్తూ వేదికపై ఉన్న బ్యానర్‌లో కనీసం సీఎం, మంత్రుల ఫొటోలు ముద్రించక వారినే అవమానించారు.. తమనేం గౌరవిస్తారు? ఇదేం సమావేశమని పేర్కొన్నారు. మంత్రి దామోదర స్పందిస్తూ వేదికపై కుర్చీలు ఏర్పాటు చేశామని.. పైకి రావాలని కోరడంతో బీఆర్ఎస్‌కు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు వేదికపై కూర్చున్నారు. మీడియా ప్రతినిధులకు అండగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సమీక్షా సమావేశానికి మీడియాను అనుమతించని విషయం గమనించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, సునీతారెడ్డి, చింతా ప్రభాకర్, మాణిక్ రావు.. మంత్రులు, అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మీడియాను సమీక్షా సమావేశానికి అనుమతించాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పట్టుబట్టినా మంత్రి పొంగులేటి ఎట్టిపరిస్థితుల్లో అనుమతించమని తెలిపారు. దీంతో సమావేశమందిరంలో ఉన్న మీడియా ప్రతినిధులు బయటకు వెళ్లాల్సి వచ్చింది.

యాసంగిలో వరిసాగు వద్దు: తుమ్మల

రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడనున్నందున యాసంగిలో రైతులు వరి సాగుకు దూరంగా ఉండాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. మంగళవారం ఖమ్మం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ అంకిత్, ఖమ్మం కలెక్టర్ దివాకర టీఎస్‌తో కలిసి ఉమ్మడి జిల్లాల పరిధిలో ఎల్ నినో పరిస్థితులు, భూగర్భజలాల లభ్యత, వ్యవసాయం, తాగునీటి సరఫరా, విద్యుత్తు వినియోగం తదితర అంశాలపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు తమ శాఖల పరిధిలోని పరిస్థితులను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు

. మంత్రి తుమ్మల మాట్లాడుతూ వానకాలం పంటలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని, యాసంగిలో వరికి బదులుగా తక్కువ నీటితో పండే పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. భూగర్భ జలమట్టాలు తగ్గుతున్న తీరుపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పప్పులు, చిరుధాన్యాలు, కూరగాయలు, తక్కువ నీటితో పండే పంటలను సాగుచేసేలా వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని, అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు.

అర్నబ్ విపత్తుని సమర్థంగా ఎదుర్కోవాలి

అమరావతి, అర్నబ్ అతి తీవ్ర తుపాను రూపంలో విపత్తు పొంచి ఉన్న నేపథ్యంలో ప్రజల ప్రాణ రక్షణకే అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కాకినాడ జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు పటిష్ఠంగా అమలు చేయాలని, ముఖ్యంగా తీర ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను సకాలంలో సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. తుపాను తీరం దాటే సమయంలో ఒక్క ప్రాణం కూడా నష్టపోకుండా చూడటమే లక్ష్యంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నిర్దేశించారు అర్నబ్ తుపాను ప్రభావం, కాకినాడ జిల్లాతో పాటు పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని తీర ప్రాంత గ్రామాల్లో చేపట్టిన ముందస్తు చర్యలు, పునరావాస కేంద్రాల ఏర్పాట్లు, సహాయక బృందాల సంసిద్ధత, విద్యుత్, తాగునీరు, రహదారులు, వైద్య సేవలపై ఉప ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ తుపాను ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉన్న తాళ్లరేవు, యు.కొత్తపల్లి, కాకినాడ అర్బన్, కాకినాడ రూరల్, కరప, తొండంగి మండలాలపై ప్రత్యేక దృష్టి సారించాలని దిశానిర్దేశం చేశారు. ఆరు తీర ప్రాంత మండలాల పరిధిలో గుర్తించిన 50 గ్రామాలు, లోతట్టు ప్రాంతాల కలిపి మొత్తం 92 ఆవాసాల నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు. మొత్తం 15 వేల మందికి పైగా పునరావాస కేంద్రాలకు తరలించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయగా, సాయంత్రంలోపు ప్రజలందరినీ సురక్షిత ప్రాంతాలకు చేర్చాలని, అందుకోసం అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా సముద్ర తీరానికి మూడు నుంచి ఐదు కిలోమీటర్ల పరిధిలోని పూరిళ్లు, రేకుల ఇళ్లు, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో నివసిస్తున్న వారిని ముందుగా తరలించాలన్నారు. హోప్ ఐలాండ్‌లోని 40 మత్స్యకార కుటుంబాలను ఇప్పటికే పడవల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు ఈ సందర్భంగా అధికారులు తెలియజేశారు.
తుఫాను ప్రభావంతో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతినే అవకాశం ఉన్నందున విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలని పవన్ కళ్యాణ్ సూచించారు

ఆర్టీజీఎస్‌తో 2,259 అంబులెన్సుల అనుసంధానం

అమరావతి, : తుపాను ప్రభావం కారణంగా అవసరమైన వారికి వెనువెంటనే వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. వైద్య సేవల్లో లోపం రాకుండా ఉండేందుకు వైద్యులు, పారామెడికల్ సిబ్బంది సెలవులను రద్దు చేసినట్లు తెలిపారు. తుపాను ప్రభావం తగ్గిన అనంతరం అంటువ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసినట్లు చెప్పారు. తుపాను కారణంగా విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడితే వెంటనే పునరుద్ధరించేందుకు జనరేటర్ల వినియోగానికి అవసరమైన ఇంధనాన్ని అదనంగా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి బోధనాసుపత్రుల వరకు మొత్తం 8,441 అత్యవసర పడకలను అందుబాటులో ఉంచామని తెలిపారు. 1,050 వైద్య బృందాలను సిద్ధం చేశామని చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన 38 బాధితుల సహాయక శిబిరాల్లో వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ముఖ్యంగా తుపాను ప్రభావం తీవ్రంగా ఉంటుందని ప్రభుత్వం గుర్తించిన 20 జిల్లాల్లోని 96 మండలాల్లో వైద్య సేవల కొనసాగింపుపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఈ 96 మండలాల్లో 1,176 ప్రభుత్వ ఆసుపత్రులు ఉన్నాయని చెప్పారు. తుపాను సన్నద్ధతపై మంత్రి సత్యకుమార్ యాదవ్ మంగళవారం సాయంత్రం వర్చువల్‌గా వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి జి. వీరపాండియన్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కేవీఎన్ చక్రధర్‌బాబు, ఆహార భద్రత విభాగం డైరెక్టర్ అరుణ్‌బాబు, వైద్య విద్య సంచాలకుడు డాక్టర్ విష్ణువర్ధన్, ప్రజారోగ్య సంచాలకుడు డాక్టర్ వెంకటరమణ, ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అధికారులతో క్షుణ్ణంగా చర్చించిన అనంతరం ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని, పర్యవేక్షణ మరింత పెరగాల్సిన అవసరం ఉందని సూచించారు. రెవెన్యూ, పంచాయతీ, ఇతర శాఖల సమన్వయంతో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో లోపాలు తలెత్తకుండా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకు అందరూ సహకరించాలని కోరారు.

గంటకు 20 కిలోమీటర్ల వేగంతో దూసుకొస్తున్న అర్నబ్ తుపాను..

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర తుపాను 'అర్నబ్ తీరంవైపు దూసుకొస్తోంది. గత 6 గంటలుగా గంటకు 20 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ వాయవ్య దిశగా ముందుకు కదులుతోంది. ఈ విషయాన్ని భారత వాతావరణశాఖ కేంద్రం వెల్లడించింది. తుపాను ప్రభావంలో తీర ప్రాంతాల్లో సముద్రం అల్లకల్లోలంగా మారింది. అలలు అంతెత్తున ఎగిసిపడుతున్నాయి. తీరానికి చేరువైనాకొద్ది తుపాను వేగం మరింత పెరుగుతున్నది.తుపాను ప్రస్తుతం విశాఖపట్నానికి ఆగ్నేయంగా 220 కిలోమీటర్లు, కాకినాడకు 240 కిలోమీటర్లు, మచిలీపట్నానికి 340 కిలోమీటర్లు, బాపట్లకు 410 కిలోమీటర్ల, ఒడిశాలోని గోపాల్‌పూర్‌కు 370 కిలోమీటర్లు దూరంలో కేంద్రీకృతమై ఉందని వెల్లడించింది. బుధవారం ఉదయం బాపట్ల-విశాఖపట్నం మధ్య తీరందాటే అవకాశముందని తెలిపింది. ముఖ్యంగా యానాం వద్ద తీరందాటే సూచనలు ఉన్నాయని పేర్కొన్నది.తుపాను తీరందాటే సమయంలో గంటకు 125-135 కిలోమీటర్ల వేగంతో గరిష్ఠంగా 150 కిలోమీటర్లు వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందని వాతావరణశాఖ తెలిపింది.

ఆర్నబ్ తుఫానుతో భారీ వర్షాలకు ఆస్కారం

ఈదురు గాలులు కూడా వీయవచ్చని సీఎం తెలిపారు. తుఫాను కారణంగా నష్ట తీవ్రతను తగ్గించేందుకు ప్రభుత్వ యంత్రాంగంసిద్ధంగా ఉందని వెల్లడించారు. తుపాను సన్నద్ధతపై జిల్లా కలెక్టర్లు, ఇతర ప్రభుత్వ యంత్రాంగంతో సీఎం ప్రతీ గంటకూ సమీక్ష నిర్వహించారు. మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా మేం ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఆర్నబ్ తుపాను రెడ్ కేటగిరీలో ఉంది. అయినా ప్రజలు ఎవరూ భయపడాల్సిన పనిలేదు. శ్రీకాకుళం నుంచి బాపట్ల వరకూ తుపాను ప్రభావం ఉంటుంది. పశ్చిమగోదావరి, కృష్ణా నుంచి శ్రీకాకుళం వరకూ ఎక్కువ వర్షాలు, గాలుల తీవ్రత ఉంటుంది. కాకినాడ సమీపంలోని యానాం వద్ద తీరాన్ని దాటే అవకాశం ఉంటుంది.తుపాను ప్రభావంతో వర్షాలు ఈ ఉదయం నుంచి ఉత్తరాంధ్రలో ప్రారంభం అయ్యాయి. మంగళవారం రాత్రికి, బుధవారం కూడా వర్షపాతం తీరప్రాంతాల్లో నమోదు అవుతుంది. కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి, మన్యం, విజయనగరం, శ్రీకాకుళం, కాకినాడ తదితర ప్రాంతాల్లో నష్ట తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. కొన్ని చోట్ల అతిభారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. శ్రీకాకుళంలో 30 సెంటిమీటర్ల, పశ్చిమగోదావరిలో 28, విశాఖ 23 సెంటిమీటర్ల మేర వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉంది. చాలా చోట్ల 10 సెంటిమీటర్ల కంటే ఎక్కువ వర్షాపాతం నమోదు అవుతుంది. తీర ప్రాంత జిల్లాల్లో సముద్రపు నీరు లోతట్టు ప్రాంతాల్లోకి చొచ్చుకు వచ్చే అవకాశం ఉంది. లోతట్టు ప్రాంతాలు, తీరప్రాంత ప్రజలు ప్రయాణాలు రద్దు చేసుకుని ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని కోరుతున్నాను. సముద్ర తీరగ్రామాలు, లంకలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు తుపాను షెల్టర్లకు వెళ్లాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

పూర్తిస్థాయి సన్నద్ధతతో యంత్రాంగం:

ప్రభుత్వానికి ప్రజల ప్రాణాలే ముఖ్యం. తుపాను ప్రభావంతో ఎక్కడా నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నాం. 290 షెల్టర్లను ఏర్పాటు చేశాం. 84,396 మందిని షెల్టర్లకు తరలించాం. రాష్ట్ర, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ లు 24 గంటలూ పనిచేస్తున్నాయి. ప్రతీ గంటకూ తుఫాను హెచ్చరికల బులెటిన్ జారీ చేస్తున్నాం. నిరంతరం తుపాను పై సమీక్ష నిర్వహిస్తున్నాను. తుపాను తీవ్రత ఉండే ప్రాంతాలకే అప్రమత్తతా హెచ్చరికలు జారీ చేశాం. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, నౌకాదళం, కోస్టు గార్డును కూడా అప్రమత్తం చేశాం. వీలైనంత మేర ఆస్తి ప్రాణ నష్టాన్ని తగ్గించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. మత్స్యకారులకు చెందిన 30 వేల పైచిలుకు బోట్లను సముద్రం నుంచి వెనక్కు రప్పించాం. గోపాల్ పూర్ లో కూడా ఏపీకి చెందిన 93 బోట్లు వాటి సిబ్బంది సురక్షితంగా ఉన్నారు. అత్యవసర వైద్య చికిత్సల కోసం వాహనాలు అంబులెన్సులు సిద్ధం చేశాం.

సాయం వద్దు.. మీరు సీఎం కావాలంటూ బాలుడి మనసులో మాట

ఖమ్మం రూరల్, అక్టోబర్ 27
: తనతో ఫొటో దిగాలన్న బాలుడి కోరికను కేటీఆర్ నెరవేర్చి బాలుడిలో ఎనలేని సంతోషాన్ని నింపారు. ఎన్నో రోజుల నుండి పరోక్షంగా కేటీఆర్‌ను టీవీలో చూస్తున్న బాలుడు స్వయంగా కేటీఆర్‌తో ఫొటో దిగాలనే కోరికను పదేపదే వెలిబుచ్చుతుండగా ఆ కోరికను పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి నెరవేర్చారు. వివరాల్లోకి వెళితే.. ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ గ్రామానికి చెందిన దరిపెల్లి అఖిల్ అనే బాలుడు గత కొద్ది రోజుల నుండి కేటీఆర్ ను చూడాలనే కొరికను బలంగా కలిగి ఉన్నాడు. కుటుంబ సభ్యులకు, ఇంటికి వచ్చిన వాళ్లందరికీ పదేపదే విషయం చెప్పి తన కోరికను వెలిబుచ్చుతుండేవాడు. అఖిల్ మనసులో ఉన్న కోరికను ఎలాగైనా తీర్చాలనే ఉద్దేశంతో కుటుంబ సభ్యులు ఈ నెల 18న ఖమ్మం జిల్లా కేంద్రం తెలంగాణ భవన్‌లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డిని కలిసి బాలుడి కోరికను వివరించారు.దీంతో స్పందించిన కందాల మంగళవారం అఖిల్ తో పాటు కుటుంబ సభ్యులను హైదరాబాద్‌కు రప్పించారు. వారిని వెంట తీసుకుని తెలంగాణ భవన్‌కు వెళ్లారు. అక్కడ కేటీఆర్ ను చూసిన అఖిల్ సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. స్వయంగా కేటీఆర్ బాలుడితో సెల్ఫీ తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంలోనే కేటీఆర్ పదేపదే నీకేమైనా సహాయం కావాలంటే చెప్పు, వైద్య సహాయం, ఇతర ఏ సహాయం కావాలన్నా చేస్తా అని చెప్పినప్పటికీ నాకు ఏమీ వద్దు సార్. మీరు ముఖ్యమంత్రి కావాలి, తప్పకుండా ముఖ్యమంత్రి అవుతారు అని అనడంతో కేటీఆర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అఖిల్ కుటుంబ సభ్యులు కేటీఆర్, కందాలకు కృతజ్ఞతలు తెలిపారు.

హెలికాప్టర్ మంత్రులకు నీళ్ల సోయి లేదు

: మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

దేవరకొండ, అక్టోబర్ 27 : రాష్ట్రంలో వచ్చిన కరువు ఎల్ నినో వల్ల కాదని, అది కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. నీళ్ల సోయి లేక కరెంట్ ఇయ్యలేని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని స్కామ్ ల తోనే రాష్ట్ర పాలన సాగుతుందన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని సాయి శివ ఫంక్షన్ హాల్‌లో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కన్నెపల్లి పుంపు హౌస్ నుండి నీళ్లు తెచ్చే సోయి లేదు. డిండి ప్రాజెక్టు కింద రైతుల పంటలు ఎండిపోతుంటే ఇక్కడ ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలకు పట్టింపు లేదు. కేసీఆర్ ఇచ్చిన 24 గంటల కరెంట్ ఇపుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఇస్తలేదో సమాధానం చెప్పాలి. కనీసం నీళ్లు ఎక్కడ నుండి తేవాలో కూడా తెలియని దద్దమ్మలు ఉన్నారని విమర్శించారు.సీఎం రేవంత్ రెడ్డి పాలనలో అన్ని స్కామ్ లే తప్పా స్కీమ్ లు లేవన్నారు. రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్‌ను కోరుకుంటున్నారన్నారు. మళ్లీ కేసీఆర్ సీఎం అయితే రాష్ట్రం బాగుపడుతుందన్నారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలో రాకేష్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ది చెప్పాలన్నారు. అర్హత ఉండి నమోదు కానీ వారిని ఓటరుగా నమోదు చేయించాలన్నారు. వెంకట్ రెడ్డి, వల్లపు రెడ్డి, టీవీఎన్ రెడ్డి, ఆంజనేయులు, లోక్య నాయక్, శంకర్ నాయక్, సర్వయ్య, రవి, రాజు, కృష్ణ, రమేష్, చిరంజీవి, వెంకటేశ్వర్ రావు, దస్రూ నాయక్, రాజవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, గోపాల్ గౌడ్ ఉన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే తెలంగాణలో కరువు పరిస్థితులు

రాష్ట్రంలో సాగునీటి కొరత, విద్యుత్తు సమస్యలు, యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా కాంగ్రెస్ సర్కార్ పట్టించుకోవడం లేదని విమర్శించారు. నదుల్లో నీళ్లు పారుతున్నా వాటిని సాగుకు వినియోగించుకోకుండా సముద్రంలోకి వదిలేస్తున్నారని, అందుబాటులో ఉన్న నీటిని రైతులకు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వస్తాయా, కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని ఎప్పుడు చేసుకుందామా? అనే ఆలోచనలో ప్రజలు ఉన్నారని చెప్పారు.చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని, గాడిదను చూస్తేనే గుర్రం విలువ తెలుస్తుందని వ్యాఖ్యానించారు. నిర్మల్ నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు మంగళవారం తెలంగాణభవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో 24 గంటల ఉచిత కరెంటు, రైతుబంధు, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి వంటి సంక్షేమ పథకాలతో రాష్ట్రం సుభిక్షంగా సాగిందని గుర్తుచేశారు. ప్రజలు కొందరు వ్యవస్థ ఎట్లయినా నడుస్తుందనే ధోరణిలో ఉండగా, కాంగ్రెస్ మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని చెప్పారు. మూడు నెలల్లోనే అన్నీ చేస్తామని చెప్పి మూడేండ్లు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని దుయ్యబట్టారు.రేవంత్‌రెడ్డి చేతకానితనం వల్లే రాష్ట్రంలో కరువు పరిస్థితులు తలెత్తినయ్. కన్నెపల్లి పంపులు ఆన్‌చేసి నీటిని ఎత్తిపోయాలని కోరినా ప్రభుత్వం స్పందించలేదు. దేవుడు తెలంగాణ ప్రజల కోసం నీళ్లు పంపిస్తే, మధ్యలో పూజారి రేవంత్‌రెడ్డి అడ్డుపడి మోటర్ల బటన్ నొక్కకుండా అడ్డుకున్నడు. గోదావరి నుంచి 750 టీఎంసీలు, కృష్ణా నుంచి 250 టీఎంసీల నీరు సముద్రంలో కలిసింది. నీళ్లందక పంటలు ఎండిపోయి తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నరు.

పదిలక్షల మందితో నిరసనకు దిగితే వ్యాపారాలు ఎలా చేసుకోవాలి..





సీఈసీ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో కాంగ్రెస్ పార్టీ నవంబర్ 1న మెగా ర్యాలీ కి పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. అయితే దీపావళి పండగ వేళ ఈ ఆందోళన కారణంగా తాము నష్టపోతామని, ర్యాలీని వాయిదా వేసుకోవాలని దేశ రాజధానిలోని వ్యాపార సంఘాలు అభ్యర్థించాయి. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దీనిపై కాంగ్రెస్ పార్టీగానీ, రాహుల్‌గాంధీగానీ సానుకూలంగా స్పందించకపోవడంతో 'ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ (జు×)' మరోసారి లేఖ రాసింది. పది లక్షల మంది నిరసనకారులు ఢిల్లీకి వస్తే వ్యాపారం ఎలా చేసుకోవాలని ప్రశ్నించింది. దీపావళి పండగ సీజన్‌లో ర్యాలీ నిర్వహించడంవల్ల రామ్‌లీలా మైదానం పరిసరాల్లో దాదాపు రూ.10 వేల కోట్ల వ్యాపారంపై ప్రభావం పడవచ్చని పేర్కొన్నది. ర్యాలీని నవంబర్ 10కి వాయిదా వేయాలని విజ్ఞప్తి చేసింది. లేదంటే వాణిజ్య ప్రాంతాలకు దూరంగా నిరసన ప్రదేశాన్ని మార్చాలని లేఖలో కోరింది. ఈ లేఖ ప్రతిని రాహుల్‌తోపాటు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖర్గేకు కూడా పంపామని, దీనిపై ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలతో చర్చించాలని కోరామని సీటీఐ చైర్మన్ బ్రిజేశ్ గోయల్ తెలిపారు. అక్టోబర్ 31, నవంబర్ 1 తేదీల్లో రామ్‌లీలా ప్రాంతంలో బారికేడ్లు ఏర్పాటు చేయడం, రోడ్లను మూసివేయడం వంటి చర్యలవల్ల వినియోగదారులు దుకాణాలకు వచ్చే అవకాశం ఉండదని ఆందోళన వ్యక్తంచేశారు. ఇరుకైన ఢిల్లీ వీధులల్లోకి లక్షలమంది నిరసనకారులు, 20 వేల వాహనాలు రావడంవల్ల వ్యాపారం జరగదన్నారు.అక్టోబర్ 10న జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనల్లో సుమారు 4 వేల మంది పాల్గొనడం వల్ల దిల్లీ అంతటా రాకపోకలకు అంతరాయం కలిగిందని తెలిపారు. దీనివల్ల వ్యాపారులకు రూ.3 వేల కోట్ల నష్టం వాటిల్లిందని వెల్లడించారు.

స్థానిక ఎన్నికలు..

సుప్రీంకోర్టులో వైసీపీకి ఎదురుదెబ్బ



ఢిల్లీ, అక్టోబరు 27 సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ గడువును పెంచాలన్న వైసీపీ అభ్యర్థనను న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ ఎన్నికలపై వైసీపీ పిటిషన్‌పై విచారణను ముగించింది. గత విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను తాము పాటించామని ఏపీ ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. నామినేషన్ల సమయం ముగిసినందున 'ఇక ఎన్నికల్లో పోటీచేయాలి.. ఆల్ ది బెస్ట్' అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించా రు.ఆయా పోలింగ్ కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, ఆ ఫుటేజ్‌ను కూడా భద్రపరచాలని ఎన్నికల కమిషన్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. నామినేషన్ల వేయడానికి ప్రతిపక్ష పార్టీలకు అవకాశం ఇవ్వట్లేదని వైసీపీ తరపు న్యాయవాది మణిందర్ సింగ్ న్యాయస్థానానికి తెలిపారు. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై తీసుకున్న చర్యలను సుప్రీంకోర్టుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ నివేదించింది. ఎన్నికల కమిషన్ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ఏపీ ప్రభుత్వం తరపున సీనియర్ కౌన్సిల్ సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు.

రైల్వే సమస్యలపై ఉన్నతాధికారులతో భీమా శ్రీధర్ చర్చలు



దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ మల్లాడి, అసిస్టెంట్ డివిజనల్ రైల్వే మేనేజర్ ఏ. సంజీవరావు, చీఫ్ ప్యాసింజర్ ట్రాన్స్‌పోర్టేషన్ మేనేజర్ రవిచంద్రన్, ఎస్‌టీఎం/రూల్స్ రాజనర్సును కలిసి భద్రాద్రి ప్రాంత ప్రయాణికుల సమస్యలను వివరించారు. భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్‌లో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంతో పాటు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. రైళ్ల ఏర్పాటు, కోవిడ్ సమయంలో నిలిపివేసిన రైళ్ల పునరుద్ధరణ, రైళ్లలో అదనపు కోచ్‌ల ఏర్పాటు, ప్రాంతానికి మెరుగైన రైల్వే కనెక్టివిటీ కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పారిశ్రామికంగా, ఆధ్యాత్మికంగా, పర్యాటకపరంగా ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందని పేర్కొన్నారు. సింగరేణి బొగ్గు గనులు, పారిశ్రామిక సంస్థలు, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి వచ్చే భక్తుల రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైల్వే సౌకర్యాలను విస్తరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రాంత ప్రజల ప్రయాణ అవసరాలకు అనుగుణంగా రైల్వే శాఖ చర్యలు తీసుకోవాలని కోరారు.

చైనా చొరబాటు అంటూ తప్పుడు ప్రచారం..

కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలి: కిరణ్ రిజిజు





అరుణాచల్ ప్రదేశ్‌లో చైనా చొరబడిందంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతోందని, దీనిపై కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. చైనా వాహనాలు భారత భూభాగంలోకి ప్రవేశించాయని, అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలపై చైనా నియంత్రణ సాధించిందని, సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తున్న భారత సైనికులకు అవసరమైన సరఫరాలు అందడం లేదని సోషల్ మీడియాలో కొన్ని వీడియోలు ప్రచారంలోకి వచ్చాయిఆ వీడియోలను కాంగ్రెస్ అధికార ప్రతినిధి రీతూ చౌధురి తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ వీడియోలు నిజమైనవి కావని భారత సైన్యం తేల్చి చెప్పింది. అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలను చైనా స్వాధీనం చేసుకుందని సీనియర్ సైనిక అధికారి లెఫ్టినెంట్ జనరల్ గిరీష్ కాళియా చెప్పినట్లు ప్రచారమైన వీడియోను భారత సైన్యం ఖండించింది. ఆ వీడియోను ఏఐ సాయంతో మార్పులు చేసి రూపొందించినట్లు స్పష్టం చేసింది. గతంలో జరిగిన మీడియా సమావేశానికి సంబంధించిన దృశ్యాలకు తప్పుడు వ్యాఖ్యలను జోడించినట్లు వెల్లడించింది

బియ్యం ధరలపై ప్రజల్లో ఆందోళన

- పేదలపై అదనపు భారం పడకుండా చర్యలు తీసుకోవాలి!
- రేషన్ బియ్యం రకం నుంచి బహిరంగ మార్కెట్ ధరల వరకు..
- సమగ్ర పరిశీలనకు ప్రజల విజ్ఞప్తి
- 25 కిలోల బస్తా ధర రూ.2,500 వరకు ఉందనే ప్రచారం
- సన్నబియ్యం పంపిణీపై సందేహాలు..
- వాస్తవాలు వెల్లడించాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి



భద్రాద్రి, పేద, మధ్యతరగతి కుటుంబా లకు నిత్యావసర వస్తువుల ధరలు భారంగా మారుతున్న నేపథ్యంలో బియ్యం ధరలు, రేషన్ ద్వారా అందుతున్న బియ్యం రకంపై ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రజల్లో చర్చ జరుగుతోంది. ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు ప్రకటించినప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో రేషన్ దుకాణాల ద్వారా అందుతున్న బియ్యం రకంపై వినియోగదారులు సందేహాలు వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరలు అధికంగా ఉన్నాయనే అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజల్లో వ్యక్తమవుతున్న సందేహాలను సంబంధిత అధికారులు పరిశీలించి వాస్తవ పరిస్థితులను వెల్లడించాలని, పేద కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తులు వ్యక్తమవుతున్నాయి.

ఎల్‌నినో ప్రభావం.. బియ్యం ధరలపై చర్చ..

వాతావరణ పరిస్థితులు, వర్షపాతం, పంటల దిగుబడిపై అంచనాలు వ్యవసాయ రంగంతోపాటు ఆహార ధాన్యాల మార్కెట్‌పైనా ప్రభావం చూపవచ్చు. ఈ నేపథ్యంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా భవిష్యత్తులో బియ్యం ధరలు పెరుగుతాయనే చర్చ ప్రజల్లో ఉండవచ్చు. అయితే ఎల్‌నినో కారణంగానే ప్రస్తుతం బియ్యం ధరలు పెరిగాయని నిర్ధారించడానికి తగిన సమాచారం అందుబాటులో లేదు. మార్కెట్‌లో నిల్వలు, కొత్త పంట రాక, సరఫరా, డిమాండ్, రవాణా వ్యయాలు, బియ్యం రకం వంటి అంశాలను పరిశీలించినప్పుడే ధరల మార్పులకు కారణాలపై స్పష్టత వస్తుంది. కాబట్టి వాతావరణ పరిస్థితుల పేరుతో ధరలు పెంచుతున్నారనే అభిప్రాయాలను నిర్ధారిత ఆరోపణలుగా పేర్కొనకుండా, సంబంధిత అధికారులు మార్కెట్ పరిస్థితులను పరిశీలించి ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించాల్సిన అవసరం ఉంది.

25 కిలోల బస్తా రూ.2,500 వరకు ఉందనే ప్రచారం పై పరిశీలన అవసరం..

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొన్ని చోట్ల 25 కిలోల బియ్యం బస్తా ధర రూ.2,500 వరకు ఉందనే ప్రచారం వినియోగదారుల్లో చర్చకు దారితీస్తోంది. అయితే ఈ ధర ఏ రకం బియ్యానికి సంబంధించినది, ఏ ప్రాంతంలో ఎంత ధరకు విక్రయిస్తున్నారు, వాస్తవంగా వినియోగదారుల నుంచి ఎంత వసూలు చేస్తున్నారు అనే వివరాలు స్వతంత్రంగా నిర్ధారించాల్సి ఉంది. బియ్యం రకం, నాణ్యత, బ్రాండ్ ఆధారంగా ధరల్లో వ్యత్యాసాలు ఉండవచ్చు. అందువల్ల ఈ ప్రచారాన్ని జిల్లా అంతటా అమలవుతున్న ధరగా భావించడం సరికాదు. మార్కెట్‌లో వివిధ రకాల బియ్యం ధరలను అధికారులు సేకరించి, హోల్‌సేల్, రిటైల్ విక్రయాల పరిస్థితిని పరిశీలిస్తే ప్రజల్లో ఉన్న సందేహాలకు సమాధానం లభిస్తుంది. ఎక్కడైనా చట్టవిరుద్ధమైన నిల్వలు లేదా ఇతర నిబంధనల ఉల్లంఘనలు ఉన్నట్లు ఆధారాలతో తేలితే, వర్తించే చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలి.

తుఫాన్ హెచ్చరికలతో ఏపీసీపీడీసీఎల్ అప్రమత్తం..

కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు



అమరావతి, అక్టోబర్ 27: ఆర్నబ్ తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ఏపీసీపీడీసీఎల్ అప్రమత్తమైంది. ?విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా ఉండాలని అధికారులకు సీఎండీ పి.పుల్లారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ?అత్యవసర పరిస్థితుల దృష్ట్యా సర్కిల్, డివిజన్ స్థాయిల్లో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ?విద్యుత్ సిబ్బంది, అధికారులు ఎవరూ సెలవులు తీసుకోకూడదని సీఎండీ స్పష్టం చేశారు. ?వర్షాలు, గాలులకు దెబ్బతిన్న తీగలు, స్తంభాల పునరుద్ధరణకు సిబ్బంది, వాహనాలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ?తెగిపడిన విద్యుత్ తీగలను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ తాకొద్దని సీఎండీ పి.పుల్లారెడ్డి విజ్ఞప్తి చేశారు

ఆర్నబ్ తుఫాన్ ప్రభావం..

పలు విమానాలు, రైళ్ల రద్దు



అమరావతి, అక్టోబరు 27ఆర్నబ్ తుఫాన్ ప్రభావం కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు విమానాలు, రైళ్లు రద్దు అయ్యాయి. ఈ మేరకు అధికారులు ఓ ప్రకటన విడుదల చేశారు. విజయవాడ ఎయిర్‌పోర్ట్‌కు ఈరోజు (మంగళవారం) రావాల్సిన ఇండిగో విమానాలను అధికారులు రద్దు చేశారు. చెన్నై- విజయవాడ , బెంగళూరు- విజయవాడ విమానాలను రద్దు చేశారు.అలాగే, ఆర్నబ్ తుఫాన్ కారణంగా భారీగా రైళ్లను అధికారులు రద్దు చేశారు.

ఇవాళ(మం గళవారం), రేపు (బుధవారం) విశాఖపట్నం మీదుగా రాకపోకలు సాగించే 45 రైళ్లను రద్దు చేసినట్లు విశాఖపట్నం వాల్తేరు డివిజన్ అధికారులు తెలిపారు. వందేభారత్, గరీబ్‌రథ్, ఫలక్‌సుమా, గోదావరి, ఉదయ్ ఎక్స్‌ప్రెస్‌తో పాటు ప్రధాన రైళ్లను రద్దు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే కరువు



నల్లగొండ, అక్టోబర్ 27: కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రాష్ట్రంలో కరువు తాండవిస్తోందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి విమర్శించారు. దేవరకొండ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అధ్యక్షతన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జగదీశ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.రాష్ట్రంలో సీఎం, మంత్రులు ప్రజా సమస్యలను గాలికొదిలేసి రాష్ట్ర ఖజానాను లూఠీ చేసే పనిలో నిమగ్నమయ్యారని ఆరోపించారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని మండిపడ్డారు. కృష్ణానీటి వినియోగంపై సీఎంకు కనీస అవగాహన లేదని అన్నారు. కన్నెపల్లి పంప్‌హౌస్ ప్రారంభించి ఉంటే రాష్ట్రంలో చెరువులు నిండి నీటితో కళకళలాడేవని పేర్కొన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం (కేఎల్ఐ) ద్వారా డిండి ప్రాజెక్టును రెండుసార్లు నింపిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు. కృష్ణా నీటిని ఏపీ పోతిరెడ్డిపాడు ద్వారా తరలించే అంశంపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడుకు లొంగిపోయి తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని ఆక్షేపించారు. అర్హులైన పట్టభద్రులంతా ఓటు నమోదు చేసుకునేలా బీఆర్ఎస్ నాయకులు చొరవ తీసుకోవాలని సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి, నాయకులు చింతల వెంకటేశ్వర్లు, బిల్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఖైత్లాపూర్ జేఎన్ఎన్యూఆర్ఎం కాలనీలో అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట ఎప్పుడు?

● భూములు ఆక్రమించుకునే వారికి అండగా నిలవడం కాదు.. ప్రభుత్వం JG9 టవర్లు నిర్మించి మరిన్ని పేద కుటుంబాలకు ఇళ్లివ్వాలి!

● పాత జీం2 భవనాల పునరాభివృద్ధితో ప్రభుత్వ భూమికి సద్వినియోగం.. పట్టణాల్లో గృహ సమస్యకు పరిష్కారం.

అభ్యుదయం – ప్రత్యేక కథనం । ఖైత్లాపూర్, కూకట్పల్లి (అక్టోబర్ 27):పేదలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం నిర్మించి అందించిన జేఎన్ఎన్యూఆర్ఎం గృహ సముదాయాల్లో అక్రమ నిర్మాణాలు, ఉమ్మడి స్థలాల ఆక్రమణలపై ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఒకప్పుడు పరిమిత విస్తీర్ణంలో నిర్మించిన ఫ్లాట్లు క్రమంగా విస్తరించడం, భవనాల పక్కన ఉన్న ఖాళీ స్థలాలను వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకోవడం, గ్రౌండ్ ఫ్లోర్లో వాణిజ్య షట్టర్లు ఏర్పాటు చేయడం వంటి పరిణామాలపై సంబంధిత అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

అదే సమయంలో, ఖైత్లాపూర్, కూకట్పల్లి, కేపీహెచ్బీ వంటి ప్రాంతాల్లో భూముల విలువ గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో, పాత ప్రభుత్వ గృహ సముదాయాలను ఆధునిక ఎత్తైన నివాస సముదాయాలుగా పునరాభివృద్ధి చేయడం మెరుగైన ప్రత్యామ్నాయంగా నిలవవచ్చు.వ్యక్తిగత ఆక్రమణలకు, అక్రమ నిర్మాణాలకు రాజకీయ అండదండలు ఉన్నాయనే ఆరోపణలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవడం కంటే ముఖ్యమైనది కాదు;అదే సమయంలో ప్రభుత్వ భూమిని ప్రజలందరికీ ఉపయోగపడేలా అభివృద్ధి చేయడం కూడా ప్రభుత్వ బాధ్యత.కొందరి ఆక్రమణలకు ప్రోత్సాహం లభించే పరిస్థితి కంటే, ప్రణాళికాబద్ధంగా జీం9 టవర్లు నిర్మించి మరిన్ని అర్హులైన కుటుంబాలకు శాశ్వత నివాసాలు కల్పించడం సమాజానికి మేలు చేస్తుంది.

250--280 చదరపు అడుగుల ఫ్లాట్లు.. ఇప్పుడు 500--600 చదరపు అడుగుల వరకు?

జేఎన్ఎన్యూఆర్ఎం పథకం కింద నిర్మించిన అసలు ఫ్లాట్లలో ఒక పడకగది, చిన్న హాల్, వంటగది, కలిపి ఉన్న బాత్రూమ్--టాయిలెట్ వంటి పరిమిత వసతులు ఉండేవని స్థానికులు చెబుతున్నారు. ఒక్కో ఫ్లాట్ కార్పెట్ ఏరియా సుమారు 250--280 చదరపు అడుగుల మేర ఉండేదని పేర్కొంటున్నారు.

అయితే, కాలక్రమంలో కొందరు యజమానులు ఫ్లాట్ల పక్కన ఉన్న ఉమ్మడి స్థలాలను వినియోగంలోకి తీసుకుంటూ, అదనపు గదులు నిర్మించుకుని తమ నివాసాలను విస్తరించారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఒకప్పుడు ఒక పడకగదికి పరిమితమైన కొన్ని ఫ్లాట్లు ప్రస్తుతం మూడు పడకగదుల గృహాల తరహాలో 500--600 చదరపు అడుగుల వరకు విస్తరించినట్లు స్థానికులు చెబుతున్నారు.

ఈ విస్తరణలకు అధికారిక అనుమతులు ఉన్నాయా? ప్రభుత్వ గృహాలకు కేటాయించిన స్థలాల్లో అదనపు నిర్మాణాలు చేపట్టేందుకు నిబంధనలు అనుమతిస్తున్నాయా? ఉమ్మడి స్థలాలను వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకునే హక్కు ఎవరు కల్పించారు? అనే ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాలి.

ఉమ్మడి స్థలాల ఆక్రమణతో కాలనీకి నష్టమే!

ప్రభుత్వ గృహ సముదాయాల్లోని ఖాళీ స్థలాలు నిరుపయోగంగా ఉన్న భూములు కావు. నివాసితుల రాకపోకలు, అత్యవసర వాహనాల ప్రవేశం, పార్కింగ్, పారిశుద్ధ్యం, గాలి--వెలుతురు వంటి అవసరాలకు అవి కీలకం. వాటిని వ్యక్తిగత నిర్మాణాల కోసం ఉపయోగిస్తే, మిగిలిన కుటుంబాల సౌకర్యాలు దెబ్బతినే ప్రమాదం ఉంది.

ఒకచోట అక్రమ నిర్మాణం కొనసాగినా చర్యలు తీసుకోకపోతే, ఇతరులు కూడా అదే పద్ధతిని అనుసరించే అవకాశం ఉంటుంది. అలా ఒక్కొక్కటిగా నిర్మాణాలు పెరిగితే, కాలనీ అసలు ప్రణాళిక పూర్తిగా మారిపోవచ్చు. భవిష్యత్తులో పునరాభివృద్ధి చేపట్టడం కూడా క్లిష్టమవుతుంది.

గ్రౌండ్ ఫ్లోర్లో వాణిజ్య షట్టర్లు.. అనుమతులు ఉన్నాయా?

కొన్ని ఫ్లాట్ల గ్రౌండ్ ఫ్లోర్ల వద్ద వాణిజ్య షట్టర్లు ఏర్పాటు చేస్తున్నారనే ఆరోపణలు కూడా పరిశీలించాల్సిన అంశం. ఈ నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయా? గృహ సముదాయాల అసలు వినియోగ నిబంధనలకు అవి అనుగుణంగా ఉన్నాయా? వాణిజ్య కార్యకలాపాల వల్ల రాకపోకలు, పార్కింగ్, చెత్త నిర్వహణ, అగ్నిప్రమాదాల సమయంలో అత్యవసర మార్గాల వినియోగంపై ఎలాంటి ప్రభావం పడుతోంది? అనే అంశాలను అధికారులు తనిఖీ చేయాలి.

ఉల్లంఘనలు నిర్ధారణ అయితే సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలి. అనుమతులతో నిర్మించిన వాటిని అక్రమంగా పరిగణించకుండా, ప్రతి నిర్మాణానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి నిష్పక్షపాతంగా వ్యవహరించాలి.

ఆక్రమణదారులకు అండా? లేక ప్రజా ప్రయోజనాలకు ప్రాధాన్యమా?

కొంతమంది స్థానిక నాయకులు అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తున్నారనే, ఆర్థిక లావాదేవీలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలకు స్వతంత్ర విచారణ, ఆధారాల ధృవీకరణ అవసరం. నిర్ధారణ కాని ఆరోపణల ఆధారంగా ఎవరినీ దోషులుగా ప్రకటించలేం. అయితే, ప్రభుత్వ భూముల ఆక్రమణలకు ఎవరైనా సహకరిస్తున్నారా? అధికారుల పర్యవేక్షణలో నిర్లక్ష్యం జరిగిందా? అనే అంశాలను తేల్చాల్సిన బాధ్యత సంబంధిత శాఖలపై ఉంది.

ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకుల బాధ్యత ఆక్రమణలకు మద్దతు ఇవ్వడం కాదు;

ప్రభుత్వ ఆస్తులను కాపాడటం, పేదల హక్కులను పరిరక్షించడం, కాలనీ అభివృద్ధికి సహకరించడం.

వ్యక్తిగత ప్రయోజనాల కోసం కొందరి అక్రమ నిర్మాణాలను సమర్థించే పరిస్థితి ఏర్పడితే, దాని నష్టం మొత్తం సమాజం భరించాల్సి వస్తుంది. అందుకు బదులుగా, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని ప్రణాళికాబద్ధంగా వినియోగించి మరిన్ని కుటుంబాలకు ఇళ్లు కల్పించే ప్రతిపాదనకు నాయకులు మద్దతు ఇవ్వాలి.

పాత జీం2 భవనాల స్థానంలో జీం9 టవర్లు నిర్మిస్తే?

ఖైత్లాపూర్ జేఎన్ఎన్యూఆర్ఎం కాలనీలోని పాత భవనాల వయస్సు, నిర్మాణ స్థిరత్వం, మరమ్మతుల అవసరాలు, ప్రస్తుత మౌలిక సదుపాయాలను ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించాలి. భవనాలు పునరుద్ధరణకు అనుకూలంగా లేకపోతే, వాటి స్థానంలో ఆధునిక సౌకర్యాలతో కూడిన జీం9 ఎత్తైన నివాస టవర్ల నిర్మాణాన్ని పరిశీలించవచ్చు.

ఇదే ప్రాంతంలోని ఇందిరమ్మ గృహ సముదాయాలు, పరిసరాల అభివృద్ధి నమూనాలను కూడా అధ్యయనం చేసి, భూమి వినియోగానికి తగిన ప్రణాళికను రూపొందించాలి. అయితే, జీం9 నిర్మాణాలకు అనుమతులు, నిర్మాణ భద్రత, రోడ్ల సామర్థ్యం, నీటి సరఫరా, మురుగునీటి వ్యవస్థ, పార్కింగ్, అగ్నిమాపక వాహనాల ప్రవేశం వంటి అంశాలపై నిపుణుల అధ్యయనం తప్పనిసరి.

తక్కువ అంతస్తుల భవనాల స్థానంలో ఎత్తైన టవర్లు నిర్మించడం ద్వారా అందుబాటులో ఉన్న భూమిని మరింత సమర్థంగా వినియోగించే అవకాశం ఉంటుంది. ప్రణాళిక ప్రకారం అదనపు గృహాలు నిర్మించగలిగితే, ప్రస్తుత అర్హులైన లబ్ధిదారులకు మెరుగైన నివాసాలు కల్పించడంతో పాటు మరిన్ని నిరుపేద కుటుంబాలకు కూడా ఇళ్లను అందించే అవకాశాన్ని ప్రభుత్వం పరిశీలించవచ్చు.

తాత్కాలిక పునరావాసం.. ఆ తర్వాత శాశ్వత గృహాలు.

పునర్నిర్మాణం అవసరమని నిపుణులు నిర్ధారిస్తే, ప్రస్తుత నివాసితులను తాత్కాలిక వసతులకు తరలించి, కొత్త భవనాలు పూర్తయిన తరువాత తిరిగి కేటాయించిన ఇళ్లలోకి చేర్చేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించవచ్చు.

అయితే, ఈ ప్రక్రియలో ప్రస్తుత అర్హులైన లబ్ధిదారుల హక్కులకు భంగం కలగకూడదు. తాత్కాలిక వసతి, అద్దె సహాయం, పునరావాస నిబంధనలు, కొత్త ఇళ్ల కేటాయింపు, నిర్మాణ గడువులు వంటి అంశాలను ముందుగానే స్పష్టంగా ప్రకటించాలి. నివాసితులతో సంప్రదింపులు జరిపి, వర్తించే చట్టాలు, పథకాల నిబంధనలకు అనుగుణంగా వారి హక్కులను రక్షించాలి.

ఇలాంటి పారదర్శక విధానంతో పునరాభివృద్ధి చేపడితే, పాత గృహాల సమస్యకు పరిష్కారం లభించడమే కాకుండా పట్టణాల్లో ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న మరెందరో అర్హులైన కుటుంబాలకు కొత్త అవకాశాలు ఏర్పడవచ్చు.

చదరపు గజం రూ. 2 లక్షలకు పైగా పలికే ప్రాంతాల్లో ప్రభుత్వ భూమికి సద్వినియోగం అవసరం.

కూకట్పల్లి, కేపీహెచ్బీ, ఖైత్లాపూర్ వంటి ప్రాంతాల్లో భూముల విలువ పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ భూములను ఎలా వినియోగించాలనే అంశంపై దీర్ఘకాలిక విధానం అవసరం. తెలంగాణ హౌసింగ్ బోర్డు ఇటీవలి వేలాల్లో కొన్ని ప్రాంతాల్లో చదరపు గజం ధర రూ. 2 లక్షలకు మించి పలికినట్లు పేర్కొంటున్న నేపథ్యంలో, సంబంధిత వేలం రికార్డుల ఆధారంగా భూముల ప్రస్తుత మార్కెట్ విలువను అంచనా వేయాలి.

అధిక విలువ కలిగిన పట్టణ భూముల్లో పాత గృహ సముదాయాలను యథాతథంగా కొనసాగించాలా? లేక భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఎత్తైన నివాస టవర్లు నిర్మించి ఎక్కువ కుటుంబాలకు వసతి కల్పించాలా? అనే అంశంపై ప్రభుత్వం సమగ్రంగా ఆలోచించాలి.

భూమి విలువ ఒక్కటే ప్రాతిపదిక కాకుండా నిర్మాణ వ్యయం, మౌలిక సదుపాయాలు, పునరావాస ఖర్చులు, పర్యావరణ ప్రభావం, దీర్ఘకాలిక నిర్వహణ, ఆర్థిక సాధ్యాసాధ్యాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ప్రభుత్వ భూమి విలువను పెంచడమే కాకుండా, ప్రజలకు శాశ్వత నివాసాలు అందించడం ప్రధాన లక్ష్యంగా ఉండాలి.

ప్రభుత్వ భూమి కొందరి వ్యక్తిగత ప్రయోజనాలకు పరిమితం కావాలా?

లేక అదే భూమి మరెందరో నిరుపేద కుటుంబాలకు శాశ్వత నివాసాలను అందించాలా?

ఇదే ఇప్పుడు ప్రభుత్వం ముందున్న కీలక ప్రశ్న.

ఖైత్లాపూర్ జేఎన్ఎన్యూఆర్ఎం కాలనీలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంతో పాటు, పాత గృహ సముదాయాల పునరాభివృద్ధికి ప్రభుత్వం చొరవ చూపాలి. ఆక్రమణలకు అడ్డుకట్ట, పారదర్శక పాలన, ఆధునిక నివాసాల నిర్మాణం--- ఈ మూడు లక్ష్యాలతో ముందుకు సాగితేనే ప్రజా ఆస్తుల పరిరక్షణతో పాటు మెరుగైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది.



దానికి బదులుగా, అందుబాటులో ఉన్న భూమిని ప్రణాళికాబద్ధంగా వినియోగించి జీం9 టవర్ల నిర్మాణం ద్వారా ఎక్కువ మందికి గృహ వసతి కల్పించే ప్రతిపాదనకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మద్దతు ఇవ్వాలి.

ఈ దిశగా భూ సర్వే, నిర్మాణాల అనుమతుల పరిశీలన, భవనాల స్థిరత్వ పరీక్షలు, లబ్ధిదారుల వివరాల ధృవీకరణ, పునరావాస ప్రణాళిక, ఆర్థిక సాధ్యాసాధ్యాల అధ్యయనం చేపట్టాలి. అనంతరం ప్రజల అభిప్రాయాలను సేకరించి పారదర్శకమైన పునరాభివృద్ధి ప్రణాళికను ప్రకటించాలి.

వ్యవసాయ బోర్ల నుంచి పరిశ్రమలకు నీటి తరలింపుపై చర్యలు ఏవి? ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 27
ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి, భవిష్యత్తులో నీటి వనరులపై ఒత్తిడి పెరిగే అవకాశమున్న నేపథ్యంలో తాగునీటి సమస్యను ముందుగానే అంచనా వేసి తగిన చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఒకవైపు ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు వ్యవసాయ బోర్ల నుంచి నీటిని ట్యాంకర్ల ద్వారా పరిశ్రమలకు తరలిస్తున్నారని ఆయన ఆరోపించారు.
సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా సమీక్షా సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సరఫరా, వ్యవసాయ బోర్ల వినియోగం, పరిశ్రమలకు నీటి తరలింపు, భూసేకరణ పరిహారం వంటి అంశాలను సమీక్షలో చర్చించారు...
ప్రజల దాహార్తిని తీర్చడానికి సరిపడా నీరు లేదని చెబుతున్న అధికారులు, గ్రామాల పరిధిలోని వ్యవసాయ బోర్ల నుంచి ట్యాంకర్ల ద్వారా పరిశ్రమలకు నిరంతరాయంగా నీటిని తరలిస్తున్న వ్యవహారంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వ్యవసాయ విద్యుత్‌ను వినియోగించుకుంటూ బోర్ల నుంచి నీటిని తోడిపోసి ట్యాంకర్లను నింపుతున్నారని, ఈ వ్యవహారం అధికారులకు తెలిసే జరుగుతోందన్న ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు.

వ్యవసాయ అవసరాల కోసం ఏర్పాటు చేసిన బోర్ల నీటిని ఇతర అవసరాలకు పెద్దఎత్తున తరలిస్తే భూగర్భ జలమట్టాలు మరింత పడిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో తాగునీటి అవసరాలను పక్కనపెట్టి పరిశ్రమలకు నీటిని సరఫరా చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై అధికారులు సమగ్ర విచారణ జరిపి, అక్రమంగా నీటిని తరలిస్తున్నట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముందస్తు కార్యాచరణ రూపొందించాలని సూచించారు. సంగారెడ్డి పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి కొరత ఏర్పడకుండా ప్రత్యామ్నాయ వనరులను గుర్తించాలని, అవసరమైన ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని, నీటి వినియోగంపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కోరారు.
లేదంటే ఖాళీ కడవలతో రోడ్లపైకి వస్తారని హెచ్చరించారు...
పరిశ్రమల స్థాపన కోసం భూసేకరణ చేపట్టిన మునిదేవునిపల్లి ప్రాంతంలో కొందరు రైతులకు ఇప్పటికీ పూర్తి స్థాయిలో పరిహారం అందలేదని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆరోపించారు. భూముల సేకరణ, పరిహారం పంపిణీ విషయంలో రెవెన్యూ అధికారులు పారదర్శకంగా వ్యవహరించడం లేదని విమర్శించారు. దళారులు రైతులను భయభ్రాంతులకు గురిచేస్తూ, ఇబ్బందులు పెడతామంటూ బెదిరించి తక్కువ ధరలకు భూములు కొనుగోలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు.భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, పరిహారం పంపిణీలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూసేకరణకు సంబంధించిన రికార్డులను పరిశీలించి, పరిహారం అందని రైతులను గుర్తించి న్యాయం చేయాలని



కోరారు.ప్రజలకు తాగునీరు అందించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్న చింత ప్రభాకర్, నీటి సమస్యను రాజకీయ అంశంగా కాకుండా ప్రజల జీవనాధారానికి సంబంధించిన అత్యంత కీలకమైన సమస్యగా పరిగణించాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని, నీటి వనరుల దుర్వినియోగాన్ని అరికట్టి ప్రజలకు సకాలంలో తాగునీరు అందించేలా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

‘బర్న్ సర్వైవర్ మిషన్’ సేవలు భేష్

ట్రస్ట్‌కు నా వంతుగా మద్దుతునిస్తా
శరీరం కాలిన వారికి ఫ్రీగా ప్లాస్టిక్ సర్జరీ
బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, అక్టోబర్ 27: ప్రమాదవశాత్తు శరీరం కాలిపోయి తీవ్ర గాయాలపాలైన, యాసిడ్ దాడికి గురై బాధపడుతున్న నిరుపేద బాధితులకు నిహారి మండల్ అందిస్తున్న సేవలు అభినందనీయమని బీఆర్ఎస్ పార్టీ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశంసించారు. ఈ మేరకు మంగళవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసిన నిహారి.. తాను స్థాపించిన బర్న్ సర్వైవర్ మిషన్ సేవియర్ (బీఎస్ఎంఎస్) ట్రస్ట్ ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాలు, ‘బర్న్ టు షైన్-2026’ లక్ష్యాలను వివరించారు.ట్రస్ట్‌కు పూర్తి మద్దతు ఇస్తానని కే టీఆర్ హామీ ఇచ్చారు. తాను అనుభవించిన వేదనను మరెవరూ పడకూడదని 2014లో ట్రస్ట్‌ను స్థాపించిన నిహారి.. కార్పొరేట్ సంస్థల సహకా రంతో 420 ఉచిత శస్త్రచికిత్సలు చేయించారు. ‘పెగాసిస్టమ్’ సంస్థ సహకారంతో ‘బర్న్ టు షైన్ 2026’ చేపట్టానని, అర్హులైన బాధితులను గుర్తించి, ప్రముఖ ప్లాస్టిక్, కాస్మెటిక్ సర్జన్ కల్యా ణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్టు తెలిపారు. అక్టోబర్ 31 వరకు రిజిస్ట్రేషన్లు కొనసాగుతాయని, 7680974918 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

రిజ్వీ బాటలోనే జయేశ్ రంజన్ వీఆర్ఎస్..
రేవంత్ సర్కార్‌లో పనిచేయలేమంటూ తప్పుకొంటున్న సీనియర్ ఐఏఎస్‌లు



। హైదరాబాద్, అక్టోబర్ 27(: రాష్ట్ర సర్వీసుల నుంచి ఒక్కొక్కరుగా సీనియర్ ఐఏఎస్ అధికారులు పక్కకు తప్పుకొం టున్నారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌లో పనిచేయలేమంటూ చేతులెత్తేస్తున్నారు. ప్రభుత్వ పెద్దల నుంచి వచ్చే ఒత్తిడులు తట్టుకోలేని, పోస్టింగ్‌ల కోసం పైరవీలు చేసుకోలేని అధికారులు ఎంతో కఠోర పరిశ్రమతో సాధించిన ఐఏఎస్‌కే రాజీనామా చేస్తున్నారు. ఐఏఎస్‌ను సాధించడం కోసం తీవ్రంగా కష్టపడి, ప్రభుత్వ యంత్రాంగంలో కీలకంగామారి ఎన్నో మంచి పనులు చేసి సర్కార్ ప్రతిష్టను పెంచి ప్రజల మన్ననలు పొందే అధికారులు ఇప్పుడు రేవంత్ పాలనలో అష్టకష్టాలు పడుతున్నారు. ఒకరు కాదు.. ఇద్దరు సీనియర్ అధికారులు గత ఏడాది కాలంలో స్వచ్ఛంద ఉద్యోగ విరమణకు దరఖాస్తు చేసుకున్నారు.
వీరిలో సయ్యద్ ముర్తుజా రిజ్వీ ఒకరు కాగా తాజాగా ఇదే దారిలో మరో సీనియర్ ఐఏఎస్ అధికారి, రాష్ట్ర ప్రభుత్వంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న జయేశ్ రంజన్ మరొకరు. 1992వ బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి జయేశ్‌రంజన్ స్వచ్ఛంద ఉద్యోగ విరమణ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆయన తన దరఖాస్తును కేంద్ర డీవోపీటికి పంపించారు. రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ఈ విషయాన్ని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆయన వీఆర్ఎస్‌కు ఆమోదం తెలిపినట్టు తెల్సింది. ఈ ప్రక్రియ ముగిసేందుకు కనీసం మూడు నెలలు పట్టే అవకాశం ఉన్నది. 1967 సెప్టెంబర్‌లో జన్మించిన జయేశ్‌రంజన్‌కు మరో ఏడాది వరకు పనిచేసే అవకాశం ఉన్నది. అయితే, ఆయన ముందే రాజీనామాకు సిద్ధపడ్డారు.

కేటీఆర్ పాస్‌పోర్ట్‌పై స్టేటస్‌కో..
జప్తు చర్యలకు హైకోర్టు బ్రేక్.. నవంబర్ 6 వరకు యథాతథ స్థితి

హైదరాబాద్, అక్టోబర్ 27 ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాస్‌పోర్ట్ జప్తునకు సంబంధించి ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం చేపట్టిన చర్యల పై హైకోర్టు స్టేటస్ కో విధించింది. నవంబర్ 6 వ రకు యథాతథస్థితిని కొనసాగించాలని మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. పాస్‌పోర్ట్ జప్తు పై అక్టోబర్ 13న జారీచేసిన ప్రొసీడింగ్స్‌తోపాటు సెప్టెంబర్ 28న ఇచ్చిన షోకాజ్ నోటీసులను సవాల్ చేస్తూ కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ ఈవీ వేణుగోపాల్ మంగళవారం విచారణ చేపట్టారు.ఈ వ్యవహారంపై పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వం, ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి, ఏసీ బీ డీజీకి నోటీసులు జారీచేశారు. చార్జిషీట్ దాఖలై, కేసు కోర్టు విచారణలో ఉన్న సమయంలో పాస్‌పోర్ట్ కార్యాలయానికి సమాచారం ఇచ్చేముందు కోర్టు అ నుమతి తీసుకున్నారా? అని న్యాయమూర్తి ఏసీబీని ప్రశ్నించారు. కోర్టు అనుమతి లేకుండా ఈ విషయంలో నిర్ణయం తీసుకునే అధికారం ఏసీబీకి ఉన్న దా? అని ప్రశ్నించగా, ఏసీబీ కోర్టులో మెమో దాఖ లు చేసి సమాచారం ఇచ్చినట్టు ప్రభుత్వ న్యాయవాది వివరించారు. తదుపరి విచారణను నవంబర్ 6వ తేదీకి వాయిదా వేశారు.
చార్జిషీట్ దాఖలయ్యాక ప్రయాణంపై ఆంక్షలా!
కేటీఆర్ తరఫున సీనియర్ న్యాయవాది గంద్ర మోహన్‌రావు వాదనలు వినిపిస్తూ.. ఫార్ములా ఈ-కార్ రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసులో కేటీఆర్‌ను అరెస్టు చేయలేదని, ఇప్పటికే చార్జిషీట్ దాఖలైందని తెలిపారు. చార్జిషీట్ దాఖలైన అనంతరం కేటీఆర్ ఏసీబీ కోర్టు ఎదుట హాజరయ్యారని, కోర్టు ఆయన ప్రయాణాలపై ఎలాంటి ఆంక్షలు విధించలేదని పేర్కొన్నారు. అయినప్పటికీ పాస్‌పోర్ట్ అధికారి ఏకపక్షంగా, సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా పాస్‌పోర్ట్ జప్తునకు చర్యలు చేపట్టారని, ఇవి పిటిషనర్ ప్రాథమిక హకులకు భంగం కలిగిస్తాయని తెలిపారు. కేంద్రం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ బీ నరసింహశర్మ వాదనలు వినిపిస్తూ.. పాస్‌పోర్ట్ అధికారుల ఎదుట వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇచ్చేందుకు కేటీఆర్‌కు అవకాశం కల్పించామని తెలిపారు. చట్టంలో అలాంటి అవకాశం కల్పించాలన్న నిబంధన లేకపోయినా, పిటిషనర్ అభ్యర్థన మేరకు వ్యక్తిగత విచారణకు అనుమతించామని, ఇప్పటివరకు పాస్‌పోర్ట్‌ను జప్తు చేయలేదని వివరించారు.
పిటిషన్‌లో కేటీఆర్ అభ్యంతరాలు
పాస్‌పోర్ట్ జప్తు చర్యలను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌లో కేటీఆర్ పలు న్యాయపరమైన అభ్యంతరాలను లేవనెత్తారు. పాస్‌పోర్ట్ జప్తునకు ప్రతిపాదిస్తూ సెప్టెంబర్ 28న షోకాజ్ నోటీసు జారీచేసిన అధికారులు, దానికి ఆధారంగా పేరొన్న ఏసీబీ నివేదికతోపాటు సంబంధిత పత్రాలను తనకు అందించలేదని తెలిపారు. ఆ పత్రాలు లేకుండా ఆరోపణలపై సమగ్రంగా సమాధానం ఇవ్వడం సాధ్యం కాదని పేర్కొన్నారు. అందువల్ల అక్టోబర్ 10న సమాధానం ఇచ్చి సంబంధిత పత్రాలను అందించాలని, తదుపరి నిర్ణయాన్ని వాయిదా వేయాలని కోరినట్టు తెలిపారు. అయితే, తన వివరణను పరిగణనలోకి తీసుకోకుండానే అక్టోబర్ 13న పాస్‌పోర్ట్ జప్తునకు సంబంధించిన ప్రొసీడింగ్స్ జారీచేశారని ఆరోపించారు. వ్యక్తిగత విచారణకు పిలిచినప్పుడే పాస్‌పోర్ట్ జప్తు చేస్తామని పేరొనడం ద్వారా అధికారులు ముందుగానే నిర్ణయానికి వచ్చినట్టు స్పష్టమవుతున్నదని తెలిపారు.వ్యక్తిగత విచారణ అనేది కేవలం ప్రక్రియను పూర్తి చేసే లాంఛనంగా మారకూడదని, సంబంధిత పత్రాలు అందించి తన వాదనలు సమర్థంగా వినిపించేందుకు అవకాశం కల్పించాలని కోరారు. ఏసీబీ కేసులో దర్యాప్తు సమయంలో తాను అధికారుల ఎదుట హాజరయ్యానని, కోర్టు విచారణకు కూడా హాజరవుతున్నానని పిటిషన్‌లో పేరొన్నారు. పాస్‌పోర్ట్ జప్తు చేయాల్సిన అవసరాన్ని సమర్థించే విధంగా తన ప్రయాణాలపై ఎలాంటి న్యాయపరమైన ఆంక్షలు లేవని తెలిపారు.

సింగూరు నీటిని హైదరాబాద్‌కు తరలించొద్దు!

మెదక్ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్...

బీరు కంపెనీలకు పూర్తిస్థాయిలో నీళ్లు.. ఐఐటీ, కేంద్ర ప్రభుత్వ సంస్థలకు సగమేనా?

సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 27
సింగూరు ప్రాజెక్టులో మిగిలిన నీటిని హైదరాబాద్‌కు తరలిస్తే జిల్లా ప్రజలకు తాగునీటి కష్టాలు తప్పవా..? 25 టీఎంసీల సామర్థ్యం ఉన్న సింగూరు ప్రాజెక్టులో ప్రస్తుతం కేవలం మూడు టీఎంసీల నీరు మాత్రమే మిగిలిందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. సింగూరు నీటిని హైదరాబాద్‌కు తరలించే ప్రయత్నాలను నిలిపివేయాలని ముగ్గురు మంత్రుల సమక్షంలో డిమాండ్ చేశారు. బీరు కంపెనీలకు పూర్తిస్థాయిలో నీటిని సరఫరా చేస్తూ, ఐఐటీతో పాటు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు సగం నీళ్లు మాత్రమే ఇస్తామనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.సింగూరు ప్రాజెక్టులో మిగిలిన నీటిని జిల్లా అవసరాలకు కేటాయించాలని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు కోరారు. ప్రాజెక్టులో మూడు టీఎంసీల నీరు మాత్రమే మిగిలిన పరిస్థితుల్లో, ఆ నీటిని హైదరాబాద్‌కు తరలించకుండా ముఖ్యమంత్రి స్థాయిలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేయించాలని



మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.బీరు కంపెనీలకు వంద శాతం నీటిని సరఫరా చేస్తూ, ఐఐటీ విద్యార్థులకు, బీడీఎల్, ఓడీఎఫ్, బీహెచ్ఈఎల్ వంటి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు సగం నీటినే అందిస్తామనడం ఏ మేరకు న్యాయమని ఎంపీ ప్రశ్నించారు. నీటి కేటాయింపులపై ప్రభుత్వం పునఃసమీక్ష చేయాలని కోరారు.
మరోవైపు ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తితే అత్యవసరంగా బోర్లు వేయించడం, అవసరమైన చోట ప్రత్యామ్నాయ నీటి వనరులను వినియోగించడం వంటి చర్యలకు ప్రణాళిక రూపొందించాలని కోరారు. తాగునీటి సమస్య పరిష్కారానికి జిల్లా కలెక్టర్లకు అవసరమైన నిధులు కేటాయించడంతో పాటు, అత్యవసర నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.
ఇక రాష్ట్రంలో విద్యుత్ కొరతను అధిగమించేందుకు సౌర విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించాలని ఎంపీ సూచించారు. కేంద్ర ప్రభుత్వ సోలార్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన వారికి అందుబాటులో ఉన్న సబ్సిడీలను వినియోగించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇళ్లపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ ఉత్పత్తిని పెంచి, ఇతర రాష్ట్రాల నుంచి అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేసే భారాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు.
హైదరాబాద్‌లో అఖిలపక్ష సమావేశం నిర్వహించి సలహాలు, సూచనలు తీసుకుంటామని మంత్రులు తెలిపినట్లు ఎంపీ వెల్లడించారు. ప్రజలకు మేలు చేసే అంశాల్లో తమ పార్టీ తరఫున సహకారం అందిస్తామని పేర్కొన్నారు.సింగూరు నీటిని జిల్లా అవసరాలకు కాపాడటం, గ్రామాల్లో తాగునీటి సమస్యను నివారించడం, విద్యుత్ ఉత్పత్తిని పెంచడం వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు కోరారు.

హైదరాబాద్‌లో భారీ పేలుడు శబ్దాలు..

భూకంపం వచ్చిందా? బ్లాస్టింగ్ జరిగిందా?



హైదరాబాద్‌లో మంగళవారం ఉదయం ఒక్కసారిగా భారీ శబ్దాలు కలకలం రేపాయి. బ్లాస్టింగ్ జరిగినట్లు వినిపించిన ఈ శబ్దాలతో పలు ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఉప్పరపల్లి, ఎర్రగడ్డ, లంగర్‌హౌస్, కేశవస్వామి నగర్‌తో పాటు రాజేంద్రనగర్ పరిసరాల్లో ఈ శబ్దాలు వినిపించినట్లు స్థానికులు తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో భూమి కంపించినట్లు అనిపించిందని పేర్కొన్నారు. దీంతో అసలు ఏం జరిగిందనే దానిపై చర్చ మొదలైంది.ఒకేసారి పలు ప్రాంతాల్లో భారీ శబ్దాలుమంగళవారం ఉదయం సుమారు 9.15 గంటల సమయంలో భారీ శబ్దాలు వినిపించడంతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. పేలుడు సంభవించిందా? భూకంపం వచ్చిందా? అనే సందేహాలతో ఇళ్ల నుంచి బయటకు వచ్చారు. రాజేంద్రనగర్ ప్రాంతంలో కొన్ని సెకన్ల పాటు భూమి కంపించినట్లు అనిపించిందని కొందరు స్థానికులు వెల్లడించారు. అయితే ఈ శబ్దాలకు సంబంధించి అధికారికంగా పూర్తి వివరాలు వెల్లడికావాల్సి ఉంది.ఒకేసారి పలు ప్రాంతాల్లో శబ్దాలు వినిపించడం, భూమి కంపించినట్లు స్థానికులు చెప్పడంతో భూకంపం వచ్చిందేమోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అయితే ఈ ఘటన భూకంపం వల్లే జరిగిందని నిర్ధారించే అధికారిక సమాచారం ప్రస్తుతం అందుబాటులో లేదు. అలాగే భూగర్భ ప్రక్రియలు లేదా ఇతర కారణాల వల్లే ఈ శబ్దాలు వచ్చాయని చెప్పడానికి కూడా ఆధారాలు లేవు. కాగా భారీ శబ్దాలు ఎక్కడి నుంచి వచ్చాయి? వాటి వెనుక కారణమేంటి? అనే అంశాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఘటనకు సంబంధించి అధికారిక వివరాలు వెలువడాల్సి ఉంది.


తుపాను పరిస్థితులపై కలెక్టర్లతో హోంమంత్రి టెలికాన్ఫరెన్స్



అమరావతి, తెలుగుప్రభ:అర్నబ్ తుపాను నేపథ్యంలో తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో హోంమంత్రి వంగలపూడి అనిత టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను పరిస్థితులు, ప్రభుత్వ యంత్రాంగం చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, ప్రజల భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కలెక్టర్లతో సమీక్షించారు. తుపాను ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు.టెలికాన్ఫరెన్స్‌లో ప్రధానంగా తీర ప్రాంత గ్రామాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయడం, తుపాను ప్రభావిత ప్రాంతాల్లో అవసరమైన సహాయక చర్యలకు సిద్ధంగా ఉండటం, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటంపై హోంమంత్రి దృష్టి సారించారు. బలమైన గాలుల కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున రహదారులు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లోని హోర్డింగ్స్‌ను వెంటనే తొలగించాలని స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. అవసరమైన చోట సహాయక చర్యలు వేగంగా చేపట్టేలా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

తుపాను సమయంలో ప్రజలకు సరైన సమాచారం చేరవేయడం అత్యంత ముఖ్యమని హోంమంత్రి పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వచ్చే నిర్ధారణలేని వార్తలు, వదంతులను ప్రజలు నమ్మవద్దని సూచించారు. ప్రభుత్వం, సంబంధిత శాఖలు జారీ చేసే అధికారిక సూచనలు, ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. తుపానును ఎదుర్కొనేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

విజయ్ సర్కారుపై మాజీ సీఎం స్టాలిన్ సెటైర్లు..!





తమిళనాడు లో జోసెఫ్ విజయ్ ప్రభుత్వానికి వరుసగా చిక్కులు ఎదురవుతున్నాయి. ఇటీవలే ఆ పార్టీకి చెందిన కార్యకర్త ఒకరు డ్రగ్స్ అక్రమ రవాణాచేస్తూ పట్టుపడి అధికార పార్టీని ఇరకాటంలో పెట్టాడు. ఇప్పుడు తేనిలోని జైలునుంచి ఖైదీలు పారిపోవడంతో ప్రభుత్వంపై విమర్శలపాలవుతోంది. వీటిపై మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ విమర్శనాస్త్రాలు సంధించారు. మొన్న 'బ్రేకింగ్ బ్యాడ్ ఇప్పుడు 'ప్రిజన్ బ్రేక్ అంటూ సోషల్ మీడియా లో పోస్టుపెట్టారు.ప్రముఖ వెబ్ సిరీస్‌ల పేర్లతో రాష్ట్రంలోని శాంతి భద్రతలను పోల్చారు. తమిళనాడులో 'బ్రేకింగ్ బ్యాడ్' తర్వాత 'ప్రిజన్ బ్రేక్' మొదలైందని స్టాలిన్ పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం బెయిల్‌పై బయట ఉన్న నేరస్థులనే పర్యవేక్షించడం లేదనుకున్నానని, జైలులో ఉన్న ఖైదీలు తప్పించుకుంటున్నా చూస్తూ కూర్చుంటోందని ఇప్పుడు స్పష్టమైందని విమర్శించారు. ఇప్పటికే పుళల్ జైలు నుంచి ఇద్దరు ఖైదీలు తప్పించుకున్న ఘటన మరవకముందే ఇప్పుడు తేని జైలు నుంచి 17 మంది పారిపోయారన్నారు.1995 తర్వాత ఒకేసారి ఇంతమంది ఖైదీలు పారిపోవడం ఇదే తొలిసారని స్టాలిన్ పేర్కొన్నారు. భద్రతా ఏర్పాట్లు, మెరుగైన సాంకేతికత ఉన్న సమయంలో ఇలాంటి ఘటనలు జరగడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. బయట ఉన్న నేరగాళ్లు స్వేచ్ఛగా నేరాలు చేస్తున్నారని, లోపల ఉన్న ఖైదీలు ధైర్యంగా తప్పించుకుంటున్నారని విమర్శలు చేశారు. మొత్తం మీద ఎవరికీ ఉపయోగపడని ప్రభుత్వం మనదని, వారు ప్రజలను రక్షించరని ఎద్దేవా చేశారు. ప్రజలే తమను తాము కాపాడుకోవాల్సిన పరిస్థితికి తమిళనాడు చేరిందని తీవ్ర విమర్శలు చేశారు.రూ.100 కోట్ల విలువైన 135 కిలోల డ్రగ్స్ అక్రమ రవాణా చేసిన కేసులో ఇటీవల నాగపట్టణానికి చెందిన టీవీకే నేత ఒకరు అరెస్టయ్యారు. దానిపై స్టాలిన్ తీవ్ర విమర్శలు చేశారు. బ్రేకింగ్ బ్యాడ్ అనే వెబ్‌సిరీస్‌ను ప్రస్తావిస్తూ.. టీవీకే 'బ్యాడ్ పార్టీ' మాత్రమే కాదని, 'బ్రేకింగ్ బ్యాడ్ పార్టీ' అని వ్యాఖ్యలు చేశారు. తాజాగా తన పోస్టులో దీనితోపాటు మరో వెబ్ సిరీస్ 'ప్రిజన్ బ్రేక్' పదాన్ని ప్రస్తావించారు.

దాడులు ఆపితే ఒక బిలియన్ డాలర్‌లు ఇస్తాం..

హౌతీలకు సౌదీ భారీ ఆఫర్..!



: సౌదీ అరేబియా హౌతీ తిరుగుబాటుదారుల మధ్య దాడులతో పశ్చిమాసియా లో ఘర్షణలు తీవ్రస్థాయికి చేరాయి. సౌదీలోని మౌలిక సదుపాయాలు, చమురు క్షేత్రాలను హౌతీలు డ్రోన్‌లు, క్షిపణులతో టార్గెట్ చేస్తుండటంతో సంపన్న దేశం తీవ్ర ఆర్థిక, ప్రాణ నష్టాలను చవిచూస్తున్నది. హర్మూజ్ జలసంధి లో ట్యాంకర్లపై ఇరాన్ చేస్తున్న దాడులవల్ల గల్ఫ్ దేశాల నుంచి చమురు ఎగుమతులకు కూడా అంతరాయం కలుగుతున్నది.దేశంలోని విమానాశ్రయాలు, చమురు కేంద్రాలపై దాడులు మరింత తీవ్రమవుతున్న నేపథ్యంలో యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ ఎట్టకేలకు హూతీలతో రాజీకొచ్చారు. కాల్పుల విరమణ కోసం ఇరాన్ మధ్యవర్తిత్వంతో తిరుగుబాటుదారులకు ఓ ఆఫర్ ఇచ్చారు. హౌతీలు తమ దేశంపై దాడులను పూర్తిగా ఆపితే 1 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.9,500 కోట్లు) ఇస్తామని సౌదీ యువరాజు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ మొత్తాన్ని ఇరాన్ ద్వారానే హూతీలకు అందించే అవకాశం ఉంది.ఈ మేరకు ఇజ్రాయెల్ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ ఒప్పందం కోసమే ఇటీవల సౌదీ రక్షణ మంత్రి ప్రిన్స్ ఖలీద్ బిన్ సల్మాన్ టెహ్రాన్‌కు వెళ్లినట్లు సమాచారం. ఆయన వచ్చిన సైనిక రవాణా విమానంలోనే హౌతీలకు ఇవ్వదలిచిన మొత్తం డబ్బును తీసుకువ చ్చినట్లు తెలుస్తున్నది. అయితే ఈ విషయాన్ని సౌదీ అధికారులు ధ్రువీకరించాల్సి ఉంది. ఇరాన్ మధ్యవర్తిత్వంతో జరిగిన శాంతి చర్చల్లో టర్కీ ఇంటెలిజెన్స్ చీఫ్, పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్, ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్, ఐఆర్‌జీసీ సీనియర్ అధికారులు పాల్గొన్నట్లు తెలిసింది.గతంలో హూతీలు యెమెన్ సర్కారుతో పోరాడుతున్న సందర్భంలో వ్యతిరేకంగా సౌదీ అరేబియా ప్రత్యక్షంగా రంగంలోకి దిగింది. ఇక అప్పటి నుంచి వీరి మధ్య ప్రత్యక్ష పోరు జరుగుతోంది. ఈ క్రమంలోనే సౌదీ వారితో ఒప్పందం కుదుర్చుకోవడానికి ముందుకు వచ్చింది.

షావుకారు జానకి కుమార్తెకు ప్రమాదం..



దివంగత సీనియర్ నటి షావుకారు జానకి కుటుంబంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఆమె పెద్ద కుమార్తె యజ్ఞప్రభ (76) చెన్నైలోని తన నివాసంలో ప్రమాదవశాత్తు వీల్‌చైర్ నుంచి కిందపడిపోయారు. కాలికి శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న ఆమె.. కిందపడిన తర్వాత తిరిగి లేవలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇంట్లో ఒంటరిగా ఉండటంతో ఆమె సాయం కోసం కేకలు వేసినా వెంటనే ఎవరూ స్పందించలేదు. చివరకు బంధువులకు సమాచారం అందడంతో అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగి ఆమెను రక్షించారు. ఈ ఘటన ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.వివరాల్లోకి వెళ్తే.. షావుకారు జానకి పెద్ద కుమార్తె యజ్ఞప్రభ చెన్నైలోని దురైపాక్కం ప్రాంతంలో ఉన్న ఓ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్నారు. ఇటీవల ఆమె కాలికి శస్త్రచికిత్స జరగడంతో వీల్‌చైర్ సహాయంతో కదులుతూ విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆమె పిల్లలు అమెరికాలో నివసిస్తుండటంతో ప్రస్తుతం ఇంట్లో ఒంటరిగా ఉంటున్నట్లు సమాచారం. సోమవారం ఉదయం బాత్రూమ్‌కు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో యజ్ఞప్రభ వీల్‌చైర్ నుంచి ప్రమాదవశాత్తు జారిపడ్డారు. కాలికి శస్త్రచికిత్స జరగడంతో ఆమెకు స్వయంగా పైకి లేవడం సాధ్యం కాలేదు. దీంతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కిందపడిన తర్వాత యజ్ఞప్రభ సాయం కోసం గట్టిగా కేకలు వేసినప్పటికీ, ఇంటి తలుపులు మూసి ఉండటంతో బయట ఉన్నవారికి ఆమె పరిస్థితి తెలియలేదు. దీంతో కొంతసేపు ఆమె ఒంటరిగానే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది.అయితే, ఎలాగైనా సాయం పొందాలనే ప్రయత్నంలో ఆమె అతికష్టం మీద సెల్‌ఫోన్ వద్దకు చేరుకుని బంధువులకు సమాచారం అందించారు. ఆమె నుంచి సమాచారం అందుకున్న బంధువులు వెంటనే స్పందించి అగ్నిమాపక సిబ్బందికి విషయాన్ని తెలియజేశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది యజ్ఞప్రభ నివాసానికి చేరుకున్నారు. ఇంటి తలుపులు తెరిచి లోపలికి వెళ్లేందుకు వీలుకాకపోవడంతో వాటిని పగులగొట్టి లోపలికి ప్రవేశించినట్లు సమాచారం. అనంతరం కిందపడి లేవలేని స్థితిలో ఉన్న యజ్ఞప్రభను రక్షించారు.కాలికి శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో ఆమె ఒంటరిగా ఉండటం ఈ ఘటనలో ఆందోళన కలిగించే అంశంగా మారింది.
ప్రమాదం జరిగిన వెంటనే బంధువులకు ఫోన్ చేయగలగడంతో ఆమెకు సాయం అందింది.కాగా, ప్రముఖ సీనియర్ నటి షావుకారు జానకి ఇటీవలే కన్నుమూసిన విషయం తెలిసిందే.

అర్నబ్ తుపాన్.. 135 కి.మీ. వేగంతో గాలులు!



అమరావతి, ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతానికి తుపాన్ ముప్పు పొంచి ఉంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలోని అర్నబ్ తుపాన్ వేగంగా తీర ప్రాంతం వైపు కదులుతోంది. గత ఆరు గంటల్లో గంటకు 20 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించిన ఈ తుపాన్.. మంగళవారం తెల్లవారుజామున 2.30 గంటల సమయానికి విశాఖపట్నానికి 170 కిలోమీటర్లు, కాకినాడకు 180 కిలోమీటర్లు, మచిలీపట్నానికి 270 కిలోమీటర్లు, బాపట్లకు 350 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉన్నట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది.
తుపాన్ ప్రభావంతో విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, కోనసీమ, అనకాపల్లి జిల్లాల్లో ఇప్పటికే వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం సాయంత్రం పోలవరం, కోనసీమ, కాకినాడ ప్రాంతాలతో పాటు తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.బుధవారం ఉదయానికి బాపట్ల--విశాఖపట్నం మధ్య యానాం సమీపంలో తుపాన్ తీరం దాటే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. తీరం దాటే సమయంలో గంటకు 125 నుంచి 135 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలు పాటించాలని సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు.

చుండ్రు అసలు ఎందుకు వస్తుంది..

ఈ ఒక్క పదార్థంతో సమస్యకు చెక్ పెట్టవచ్చు..



చుండ్రు చాలా మందిని ఇబ్బంది పెట్టే సాధారణ తల చర్మ సమస్య. తలలో దురద, తెల్లని పొరలు రాలిపోవడం, జుట్టు నిర్జీవంగా కనిపించడం వంటి లక్షణాలు దీనివల్ల కనిపిస్తాయి. చుండ్రుకు ప్రధాన కారణాల్లో ఒకటి మలాసెజియా అనే ఫంగస్ అధికంగా పెరగడం. ఈ సమస్యను తగ్గించడంలో నిమ్మకాయను సహజసిద్ధమైన గృహచికిత్సగా చాలాకాలంగా ఉపయోగిస్తున్నారు. నిమ్మలో ఉండే సిట్రిక్ యాసిడ్, యాంటీ మైక్రోబియల్ గుణాలు తల చర్మాన్ని శుభ్రపరచడంతోపాటు ఫంగస్ పెరుగుదలను నియంత్రించడంలో సహాయపడతాయి. నిమ్మరసంతోపాటు ఉసిరికాయ రసం కలిపి ఉపయోగించడం చుండ్రు తగ్గించడంలో ఉపయోగకరంగా ఉంటుంది. రెండు టేబుల్ స్పూన్ల నిమ్మరసానికి రెండు టేబుల్ స్పూన్ల ఉసిరికాయ రసం కలిపి కాటన్ సహాయంతో తల చర్మానికి పట్టించాలి. సుమారు 30 నిమిషాల తర్వాత నీటితో శుభ్రంగా కడిగేయాలి. ఈ మిశ్రమం తల చర్మంలోని మృతకణాలను తగ్గించడంతోపాటు జుట్టు కుదుళ్లకు పోషణనిచ్చి సహజమైన మెరుపును అందించడంలో సహాయపడుతుంది.

పెరుగు లేదా తేనె..

పెరుగుతో నిమ్మరసం కలిపి వాడటం కూడా చుండ్రును తగ్గించేందుకు మంచి మార్గంగా చెప్పవచ్చు. రెండు టేబుల్ స్పూన్ల పెరుగులో ఒక టేబుల్ స్పూన్ నిమ్మరసం కలిపి తల చర్మానికి పట్టించి 30 నిమిషాల తర్వాత మృదువైన షాంపూతో తలస్నానం చేయాలి. పెరుగులోని సహజ ఎంజైములు, నిమ్మలోని ఆమ్ల గుణాలు కలిసి చుండ్రును తగ్గించడంతోపాటు జుట్టును మృదువుగా ఉంచడంలో సహాయపడతాయి. నిమ్మరసం, తేనె కలయిక కూడా తల చర్మానికి మేలు చేస్తుంది. ఒక టేబుల్ స్పూన్ నిమ్మరసంలో మూడు టేబుల్ స్పూన్ల తేనె కలిపి తలకు పట్టించి 20 నిమిషాల తర్వాత మైల్డ్ షాంపూతో కడగాలి. తేనెలో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఫంగస్ పెరుగుదలను నియంత్రించడంలో సహాయపడతాయి. అలాగే తల చర్మాన్ని తేమగా ఉంచి పొడిబారడం, దురద వంటి సమస్యలను తగ్గిస్తాయి. మంచి ఫలితాల కోసం మూడు నుంచి నాలుగు రోజులకు ఒకసారి ఉపయోగించవచ్చు.

గుడ్డు లేదా టీ డికాక్షన్..

గుడ్డు, నిమ్మరసం మిశ్రమం కూడా జుట్టు సంరక్షణలో ఉపయోగపడుతుంది. ఒక గుడ్డును బాగా గిలక్కొట్టి అందులో ఒక టేబుల్ స్పూన్ నిమ్మరసం కలపాలి. ఈ మిశ్రమాన్ని తల చర్మానికి పట్టించి 30 నిమిషాల తర్వాత మైల్డ్ షాంపూతో కడగాలి. గుడ్డు సహజ కండిషనర్‌గా పనిచేయడంతోపాటు మృతకణాలను తొలగించి జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. టీ డికాక్షన్‌తో నిమ్మరసం కలిపి ఉపయోగించడం కూడా చుండ్రును తగ్గించడంలో ఉపకరిస్తుంది. రెండు టీ స్పూన్ల టీ పొడిని అర కప్పు వేడి నీటిలో మరిగించి వడకట్టాలి. చల్లారిన తర్వాత అందులో ఒక టీ స్పూన్ నిమ్మరసం కలిపి తల చర్మానికి పట్టించాలి. సుమారు 20 నిమిషాల తర్వాత

నీటితో శుభ్రంగా కడిగేయాలి.

టీలోని యాంటీ ఆక్సిడెంట్లు, నిమ్మలోని యాంటీ మైక్రోబియల్ గుణాలు కలిసి తల చర్మాన్ని తాజాగా ఉంచడంలో సహాయపడతాయి. అయితే నిమ్మరసం నేరుగా తలకు ఉపయోగించే ముందు చిన్న భాగంలో పరీక్షించడం మంచిది. తల చర్మంపై గాయాలు, ఇన్‌ఫెక్షన్లు లేదా తీవ్రమైన దురద ఉంటే ఈ చిట్కాలను ఉపయోగించే ముందు చర్మవ్యాధి నిపుణులను సంప్రదిం చడం అవసరం. చుండ్రు ఎక్కువకాలం కొనసాగినా లేదా తీవ్రమైనా వైద్యుల సలహా తీసుకోవడం ఉత్తమం.

డిప్రెషన్, మానసిక సమస్యలకు ఉత్తమంగా పనిచేసే ఆయుర్వేద మూలికలు ఇవి..



ప్రపంచవ్యాప్తంగా డిప్రెషన్ ఒక ప్రధాన మానసిక ఆరోగ్య సమస్యగా మారుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) అంచనా ప్రకారం 30 కోట్లకు పైగా ప్రజలు డిప్రెషన్‌తో బాధపడుతున్నారని వెల్లడైంది. ఈ పరిస్థితిని అధిగమించడానికి వైద్య చికిత్సతోపాటు సమతుల ఆహారం, ఆరోగ్యకరమైన జీవనశైలి కూడా కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా తాజా పండ్లు, కూరగాయలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల డిప్రెషన్ లక్షణాలు కొంతవరకు తగ్గే అవకాశం ఉంటుందని పలు అధ్యయనాలు సూచిస్తున్నాయి. అదే సమయంలో కొన్ని ఆయుర్వేద మూలికలు కూడా మానసిక ప్రశాంతతకు తోడ్పడతాయని చెబుతున్నారు. అయితే వీటిని తప్పనిసరిగా ఆయుర్వేద నిపుణుల పర్యవేక్షణలోనే ఉపయోగించాలి.

బ్రహ్మి, అశ్వగంధ, జటామాంసి..

ఆయుర్వేదంలో ఎంతో పేరుగాంచిన మూలిక బ్రహ్మి. ఇది మానసిక ఒత్తిడిని తట్టుకునే శక్తిని పెంచే అడాప్టోజెన్‌గా గుర్తింపు పొందింది. ఇది మెదడులో సెరోటోనిన్ స్థాయిలను మెరుగుపరచడంలో సహాయపడుతుందని, దీంతో మనసు ప్రశాంతంగా ఉండటంతోపాటు ఆందోళన తగ్గే అవకాశం ఉంటుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అశ్వగంధ ఒత్తిడి, ఆందోళనను తగ్గించడంలో విస్తృతంగా ఉపయోగించే ఆయుర్వేద మూలిక. ఇందులో ఉండే క్రియాశీల పదార్థాలు భావోద్వేగ, శారీరక అలసట వల్ల కలిగే ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. దీంతో శరీరం, మనసు రెండూ కొంత రిలాక్స్‌గా ఉండేందుకు దోహదపడుతుంది. జటామాంసి సహజసిద్ధమైన యాంటీ-డిప్రెసెంట్, యాంటీ-స్ట్రెస్, యాంటీ-ఫటీగ్ లక్షణాలను కలిగి ఉందని ఆయుర్వేదంలో పేర్కొన్నారు. ఇది ప్రతికూల ఆలోచనలను తగ్గించి, మనసును సానుకూల దిశగా మళ్లించడంలో ఉపయోగపడుతుందని చెబుతున్నారు. పుదీనా..పుదీనా లేదా పెప్పర్‌మింట్‌లో ఉండే మెంథాల్ మనసుకు చల్లదనాన్ని, ప్రశాంతతను అందిస్తుంది.

యాంటీ ఆక్సిడెంట్లు అంటే ఏమిటి..

ఇవి శరీరంలో ఏం చేస్తాయి.. ఎలా పొందాలి..?



ఎక్కువ కాలం ఆరోగ్యంగా, ఉత్సాహంగా జీవించాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. జీవితకాలాన్ని పూర్తిగా నియంత్రించడం మన చేతుల్లో లేకపోయినా, ఆరోగ్యకరమైన జీవనశైలి, పోషకాహారం ద్వారా అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాలను రోజువారీ ఆహారంలో చేర్చడం వల్ల శరీర కణాలను రక్షించడంతోపాటు వయస్సు పెరుగుతున్న కొద్దీ వచ్చే అనేక ఆరోగ్య సమస్యల ముప్పును తగ్గించడంలో సహాయపడతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ వల్ల కణాలకు కలిగే నష్టాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. గుండె జబ్బులు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో ఇవి ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా శరీరంలో వాపులను తగ్గించడం, కణాల పనితీరును మెరుగుపరచడం ద్వారా వృద్ధాప్య లక్షణాలు ఆలస్యంగా కనిపించేందుకు కూడా తోడ్పడే అవకాశం ఉంటుంది.

నట్స్, పండ్లు, గింజలు..

డార్క్ చాక్లెట్, దానిమ్మ, గుమ్మడికాయ గింజలు, కొత్తిమీర, బ్లూబెర్రీస్, వివిధ రకాల నట్స్, రాజ్మా, క్రాన్‌బెర్రీస్, గోజీ బెర్రీస్, టమాటాలు వంటి ఆహారాల్లో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. వీటిని సమతుల ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన అనేక పోషకాలు అందుతాయి. యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని వివిధ అవయవాలకు భిన్న రకాలుగా ప్రయోజనం చేకూరుస్తాయి. బీటా కెరోటిన్ కంటి ఆరోగ్యానికి మేలు చేస్తే, లైకోపీన్ పురుషుల ప్రోస్టేట్ ఆరోగ్యానికి తోడ్పడుతుంది. ఫ్లేవనాయిడ్లు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. స్పిరులినా రోగనిరోధక శక్తిని పెంచేందుకు ఉపయోగపడుతుంది. అలాగే టీ, కాఫీల్లో ఉండే పాలీఫెనాల్స్ కొవ్వుల ఆక్సీకరణను తగ్గించి, శరీరంలో వాపులను నియంత్రించడంలో దోహదపడతాయి. నారింజ, బెర్రీస్ వంటి పండ్లలో విటమిన్ ఎ, సి, ఇ తోపాటు పాలీఫెనాల్స్, సెలీనియం వంటి ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంతోపాటు శరీరాన్ని ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షించడంలో సహాయపడతాయి.

అల్లం, యాలకులు..

ఆయుర్వేదం ప్రకారం అల్లం అత్యంత ప్రయోజనకరమైన ఆహార పదార్థాల్లో ఒకటి. ఇందులో అనేక రకాల యాంటీఆక్సిడెంట్లు ఉండటం వల్ల ఫ్రీ రాడికల్స్ ప్రభావాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. దీంతో గుండె జబ్బులు, కీళ్ల నొప్పులు, కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా ఇది తోడ్పడుతుంది. యాలకులు కూడా ఆరోగ్యానికి మేలు చేసే సుగంధ ద్రవ్యాల్లో ఒకటి. యాలకులతో తయారుచేసిన టీ శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపించడంలో సహాయపడుతుంది. శరీర వ్యవస్థలను శుభ్రంగా ఉంచుతుంది. వాము గింజలు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటిలో ఉండే నియాసిన్, థైమాల్ వంటి పదార్థాలు గుండె పనితీరుకు తోడ్పడటం తోపాటు సహజ తేనె..

తేనెను కూడా ఆయుర్వేదంలో అత్యుత్తమ సహజ ఆహార పదార్థంగా పరిగణిస్తారు. ఇందులో ఉండే సహజ ఖనిజాలు, జీవ ఎంజైమ్‌లు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడతాయి. అలాగే చర్మ ఆరోగ్యాన్ని కాపాడి వృద్ధాప్య లక్షణాలు ఆలస్యంగా కనిపించేందుకు కూడా కొంతవరకు దోహదపడతాయి. అయితే ఈ ఆహారాలు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయకారిగా ఉంటాయి గానీ, ఇవి ఏ వ్యాధికీ ప్రత్యామ్నాయ చికిత్స కావు. దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్నవారు లేదా ప్రత్యేక ఆహార నియమాలు పాటించాల్సిన వారు వైద్యులు లేదా పోషకాహార నిపుణుల సలహాతోనే ఆహారంలో మార్పులు చేసుకోవడం మంచిదని నిపుణులు తెలియజేస్తున్నారు.

కంటి సమస్యలు ఉన్నవారు తీసుకోవాల్సిన ఆహారాలు ఇవే..



కళ్లు పొడిబారడం (డ్రై ఐ సిండ్రోమ్) ప్రస్తుతం చాలా మందిలో కనిపిస్తున్న సాధారణ సమస్య. ఎక్కువసేపు కంప్యూటర్, మొబైల్ స్క్రీన్‌లను చూడటం, ఏసీ గదుల్లో ఎక్కువ సమయం గడపడం, వయస్సు పెరగడం, కొన్ని ఆరోగ్య సమస్యలు లేదా పోషకాల లోపం వంటి కారణాల వల్ల ఈ సమస్య తలెత్తుతుంది. దీనివల్ల కళ్లలో మంట, ఎర్రబడటం, మసకగా కనిపించడం, కనురెప్పలు అతుక్కుపోయినట్లు అనిపించడం వంటి ఇబ్బందులు ఎదురవుతాయి. అయితే కొన్ని సహజమైన చిట్కాలు, సరైన ఆహారపు అలవాట్లు ఈ సమస్య నుంచి ఉపశమనం కలిగించడంలో సహాయపడతాయి. కళ్ల ఆరోగ్యానికి విటమిన్ ఎ, విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవడం అవసరం. ముఖ్యంగా విటమిన్ ఎ కంటి ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుంది. క్యారెట్, బొప్పాయి, మామిడి, పాలకూర వంటి ఆకుకూరలు, పసుపు, ఎరుపు, ఆకుపచ్చ రంగు కూరగాయలను ఆహారంలో చేర్చడం వల్ల అవసరమైన పోషకాలు అందుతాయి. అలాగే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల కళ్లలో సహజంగా కన్నీటి ఉత్పత్తి మెరుగుపడి పొడిబారడం తగ్గే అవకాశం ఉంటుంది.

ఈ చిట్కాలను పాటించాలి..


కొబ్బరి నూనె కూడా డ్రై ఐ సమస్యలో కొంత ఉపశమనం కలిగిస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ, తేమను కాపాడే గుణాలు కళ్ల చుట్టూ ఉన్న చర్మాన్ని మృదువుగా ఉంచడంలో సహాయపడతాయి. రెండు నుంచి మూడు చుక్కల కొబ్బరి నూనెను కళ్ల చుట్టూ నెమ్మదిగా రెండు నుంచి మూడు నిమిషాలు మసాజ్ చేసి, చర్మం పూర్తిగా పీల్చుకునే వరకు వదిలేయాలి. అయితే నూనె నేరుగా కంట్లో పడకుండా జాగ్రత్త వహించాలి. కీరదోస ముక్కలను కళ్లపై ఉంచడం కూడా ఉపశమనం కలిగించే చిట్కాల్లో ఒకటి. చల్లగా ఉంచిన కీరదోస ముక్కలను 15 నిమిషాల పాటు కళ్లపై ఉంచితే మంట, దురద, ఎర్రదనం తగ్గడంలో సహాయపడుతుంది.

లేటు వయస్సులో గర్భం దాల్చాలని చూస్తున్న మహిళలు తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన విషయాలు ఇవే..

ప్రస్తుతం దేశంలో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు, ఆర్థిక స్వావలంబన, ఆలస్య వివాహాలు వంటి కారణాల వల్ల చాలా మంది మహిళలు 30 ఏళ్ల తర్వాత గర్భం దాల్చాలని నిర్ణయించుకుంటున్నారు. ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నప్పటికీ, వయస్సు పెరుగుతున్న కొద్దీ సంతానోత్పత్తి సామర్థ్యంలో సహజంగానే మార్పులు వస్తాయని నిపుణులు చెబుతు న్నారు. అందుకే ఆలస్యంగా మాతృత్వాన్ని ఎంచుకునే మహిళలు ముందుగానే సరైన అవగాహనతో నిర్ణయం తీసుకోవడం అవసరమని సూచిస్తున్నారు. మహిళ జన్మించినప్పుడే ఆమె జీవితాంతం ఉండే అండాల సంఖ్య నిర్ణయం అవుతుంది. వయస్సు పెరిగే కొద్దీ ఈ అండాల సంఖ్య మాత్రమే కాదు, వాటి నాణ్యత కూడా క్రమంగా తగ్గుతుంది. సాధారణంగా 20 ఏళ్ల ప్రారంభంలో ఉన్న మహిళలకు ప్రతి నెల గర్భం దాల్చే అవకాశం 25 నుంచి 30 శాతం వరకు ఉంటుంది. అయితే 30 ఏళ్ల తర్వాత ఈ సామర్థ్యం తగ్గడం ప్రారంభమవుతుంది. 35 ఏళ్లు దాటిన తర్వాత ఈ తగ్గుదల మరింత వేగంగా ఉంటుంది.



దీర్ఘకాలంలో ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా రోజూ పాటించాల్సిన సూచనలు ఇవే..



నేటి జీవనశైలిలో శారీరక శ్రమ తగ్గిపోవడం, ఒత్తిడి పెరగడం, నిద్రలేమి వంటి కారణాల వల్ల గుండె సంబంధిత వ్యాధులు అన్ని వయసుల వారిలో పెరుగుతున్నాయి. చాలా మంది ఛాతినొప్పి, అధిక రక్తపోటు లేదా కొలెస్ట్రాల్ పెరిగిన తర్వాతే గుండె ఆరోగ్యం గురించి ఆలోచిస్తారు. అయితే గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే సమస్యలు వచ్చిన తర్వాత కాదు, ప్రతిరోజూ కొన్ని ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించడం అత్యంత ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. గుండె ఆరోగ్యానికి కండరాల బలం కూడా కీలక పాత్ర పోషిస్తుంది. శరీరంలో కండరాల మోతాదు ఎక్కువగా ఉంటే ఇన్సులిన్ నిరోధకత తగ్గడం, రక్తపోటు నియంత్రణలో ఉండటం, రక్తనాళాలు గట్టిపడే ప్రమాదం తగ్గడం వంటి ప్రయోజనాలు ఉంటాయి. కండరాలు కేవలం శరీర బలానికే కాకుండా గుండెను రక్షించే అవయవంలా కూడా పనిచేస్తాయి.

వీఓ2 మ్యాక్స్ అంటే..

వ్యాయామ సమయంలో శరీరం ఉపయోగించగలిగే గరిష్ట ఆక్సిజన్ పరిమాణాన్ని వీఓ2 మ్యాక్స్ (ఎంఎల్2 మీఐఎన్)గా పిలుస్తారు. ఈ స్థాయి ఎంత ఎక్కువగా ఉంటే గుండె, ఊపిరితిత్తుల పనితీరు అంత మెరుగ్గా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. వీఓ2 మ్యాక్స్ మెరుగ్గా ఉండటం వల్ల శారీరక సామర్థ్యం పెరగడం, రక్తనాళాలు ఆరోగ్యంగా ఉండటం, ఎక్కువకాలం ఆరోగ్యవంతమైన జీవితం గడిపే అవకాశం పెరుగుతుంది.

క్రిస్మస్ కానుకగా షారుఖ్ ఖాన్ 'కింగ్'..

కొత్త పోస్టర్ విడుదల.!

బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'కింగ్' నుంచి మేకర్స్ తాజాగా ఒక కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో షారుఖ్ ఖాన్ మరోసారి రొమాంటిక్ లవర్ బాయ్ లుక్‌లో కనిపించి అభిమానులను అలరించనున్నారు. తన 60 ఏళ్ల వయసులోనూ లవర్ బాయ్‌గా నటిస్తున్నట్లు ఈ పోస్టర్ ద్వారా తెలుస్తుంది. ఈ సినిమాకు సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తుండగా, సోషల్ మీడియా వేదికగా షారుఖ్ ఖాన్ ఈ పోస్టర్‌ను షేర్ చేస్తూ సినిమా థియేట్రికల్ విడుదల తేదీని కూడా అధికారికంగా ప్రకటించారు.

"ఆజ్ ఫిర్ యాద్ ఆయా... కాతిల్ నహీ... ఆషిక్ హూ మే..." అంటూ షారుఖ్ ఖాన్ తన ఇన్ స్టాగ్రామ్ ఖాతాలో క్యాప్షన్ ఇస్తూ ఈ పోస్టర్‌ను పంచుకున్నారు. ఈ చిత్రంలో షారుఖ్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా, ఆయన కూతురు సుహానా ఖాన్ కూడా కీలక పాత్రలో కనిపించనుంది. వీరితో పాటు దీపికా పదుకొణె, అభిషేక్ బచ్చన్, రాణి ముఖర్జీ తదితరులు ఈ చిత్రంలో ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న ఈ చిత్రం క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 24, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.




సినిమా న్యూస్

నాగచైతన్య కెరీర్‌లోనే భారీ డీల్..

రూ.45 కోట్లకు 'వృషకర్మ' హక్కులు?

'తండేల్' సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న అక్కినేని నాగచైతన్య ఇప్పుడు 'వృషకర్మ'తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. కార్తీక్ వర్మ దండు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం మిస్టరీ, అతీంద్రియ అంశాలతో కూడిన థ్రిల్లర్‌గా రూపొందుతోంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, సినిమా నేపథ్యంపై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. తాజాగా ఈ సినిమా పంపిణీ హక్కులకు సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ నగర్‌లో చక్కర్లు కొడుతోంది. ప్రముఖ నిర్మాత దిల్ రాజుకు చెందిన ఎస్‌వీసీ రిలీజెస్ సంస్థ 'వృషకర్మ' పంపిణీ హక్కులను సొంతం చేసుకున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. అయితే, ఈ హక్కుల కోసం దిల్ రాజు ఏకంగా రూ.45 కోట్లు చెల్లించినట్లు తాజా సమాచారం వినిపిస్తోంది. ఇందులో రూ.40 కోట్లు తిరిగి చెల్లించని మొత్తంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

ఈ ఒప్పందానికి సంబంధించిన పూర్తి ఆర్థిక వివరాలపై అధికారిక క్లారిటీ లేదు. ఒకవేళ ఇదే నిజమైతే, నాగచైతన్య కెరీర్‌లోనే అత్యంత భారీ పంపిణీ ఒప్పందాల్లో ఇది ఒకటిగా నిలిచే అవకాశం ఉంది. ఈ వార్తతో సినిమాపై వ్యాపార వర్గాల్లోనూ ఆసక్తి పెరుగుతోంది. థియేట్రికల్ పంపిణీ హక్కులతో పాటు 'వృషకర్మ' డిజిటల్ ప్రసార హక్కులు కూడా నిర్మాతలకు మంచి మొత్తాన్ని తెచ్చిపెట్టినట్లు సమాచారం. అయితే,
డిజిటల్ హక్కులను ఏ సంస్థ కొనుగోలు చేసింది? ఎంత ధరకు ఒప్పందం దగ్గరపడుతుండటంతో చిత్రబృందం త్వరలో ప్రచార కార్యక్రమాలను మరింత వేగవంతం చేయనున్నట్లు తెలుస్తోంది.



'వృషకర్మ' చిత్రాన్ని ఎస్‌వీసీసీ పతాకంపై బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నారు. సుకుమార్ రైటింగ్స్ ఈ ప్రాజెక్టుతో అనుబంధంగా ఉండగా, బాపినీడు సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. ఇందులో నాగచైతన్య సరసన మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుండగా, స్పర్శ శ్రీవాస్తవ ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం సినిమా చిత్రీకరణ ముగింపు దశకు చేరుకున్నట్లు సమాచారం. మరోవైపు నిర్మాణానంతర పనులు కూడా కొనసాగుతున్నాయి. ఈ చిత్రాన్ని 2026 డిసెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని చిత్రబృందం లక్ష్యంగా పెట్టుకుంది. 'తండేల్' తర్వాత నాగచైతన్య నుంచి వస్తున్న సినిమా కావడంతో అభిమానుల్లో అంచనాలు పెరిగాయి.

యశ్‌రాజ్ ఫిల్మ్స్ 'బేపర్వా'

బాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ యశ్‌రాజ్ ఫిల్మ్స్ రూపొందిస్తున్న తాజా రొమాంటిక్ యాక్షన్ డ్రామాకు 'బేపర్వా' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. అహాన్ పాండే, షర్వరీ జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి అలీ అబ్బాస్ జాఫర్ దర్శకత్వం వహిస్తున్నారు. సోమవారం టైటిల్ అనౌన్స్‌మెంట్‌తో పాటు ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. 'ఫియర్‌లెస్ ఇన్ లవ్' అనే ట్యాగ్‌లైన్‌తో విడుదల చేసిన పోస్టర్ ఆకట్టుకునేలా ఉంది. వచ్చే ఏడాది మార్చి 26న ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ తెలిపారు'సైయారా'చిత్రంతో బాలీవుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్న అహాన్ పాండే ఈ సినిమాతో కెరీర్‌లో మరో భారీ ప్రాజెక్ట్‌లో భాగమవుతున్నారు. ప్రేమ, సంగీతం, యాక్షన్ ప్రధానాంశాలుగా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారని తెలిసింది. దర్శకుడు అలీ అబ్బాస్ జాఫర్‌కు యశ్‌రాజ్ ఫిల్మ్స్‌లో ఇది ఐదో సినిమా.



సెన్సార్ పూర్తి చేసుకున్న 'ఆదర్శ కుటుంబం'..

ప్రీ-రిలీజ్ ఈవెంట్ నేడే!

విక్టరీ వెంకటేష్, స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'ఆదర్శ కుటుంబం'. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఎస్.ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం అక్టోబర్ 30న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా సెన్సార్‌ను పూర్తి చేసుకుంది. ఈ సినిమాకు సెన్సార్ బోర్డు నుంచి 'U/A' సర్టిఫికేట్ లభించింది. అంతేగాకుండా ఈ సినిమా తమిళ్ సినిమా 'బ్లడ్డీ'కి ఎలాంటి సంబంధం లేదని నటి శ్రీనిధి శెట్టి స్పష్టం చేశారు.

ఇక సినిమా విడుదలకు రంగం సిద్ధం కావడంతో, మేకర్స్ హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ, శిల్పకళా వేదిక వేదికగా ఈరోజు సాయంత్రం 6 గంటల నుంచి ఘనంగా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహిస్తున్నారు. శ్రేయాస్ గ్రూప్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకకు అభిమానులు భారీగా తరలివచ్చే అవకాశం ఉంది. శ్రీనిధి శెట్టి, నారా రోహిత్, నివేతా థామస్, డింపుల్ హయతి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ భారీ చిత్రం అక్టోబర్ 30న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.



'రామాయణ' పాటలపై విమర్శలు..

స్పందించిన ఏఆర్ రెహమాన్!



నితేశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కిన మోస్ట్ అంటెసిపేటెడ్ ప్రాజెక్ట్ 'రామాయణ' (ఇందులో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయిపల్లవి సీతమ్మగా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. అయితే, ఈ చిత్రంలోని పాటలపై వస్తున్న విమర్శల పట్ల తాజాగా రెహమాన్ ఓ ఇంటర్వ్యూలో స్పందించాడు. మొదట్లో ఈ సినిమాలోని పాటలను తప్పుబట్టిన వారే, ఆ తర్వాత తమ అభిప్రాయాన్ని మార్చుకుని క్షమాపణలు చెబుతున్నారని రెహమాన్ పేర్కొన్నారు. ట్రోల్స్ మరియు విమర్శలను తాను పెద్దగా పట్టించుకోనని, కేవలం తన పనిని వంద శాతం నిజాయతీగా చేయడంపైనే పూర్తి దృష్టి పెడతానని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సినిమాకు సంగీతం అందించే క్రమంలో పడే శ్రమను ఆయన పంచుకున్నారు. ట్యూన్స్‌లో పదేపదే మార్పులు చేస్తూ ఎంతో కష్టపడతామని, అన్నీ పూర్తయ్యేసరికి బయట వచ్చే కామెంట్లను పట్టించుకునే శక్తి కూడా ఉండదని చెప్పారు. ఒక పాటను ఎన్నోసార్లు కూలంకషంగా పరిశీలించి, సంతృప్తి చెందిన తర్వాతే తుది రూపం ఇస్తామని తెలిపారు. తన కుమారుడు చెప్పిన మాటను గుర్తుచేసుకుంటూ.. నిన్న విమర్శించిన వాళ్లే.. ఈ రోజు క్షమాపణలు చెబుతారని నా కొడుకు నాతో అంటుంటాడు. నేను మాత్రం నా పనిని నిజాయతీగా చేశాను, ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారనే నమ్మకం ఉంది అని రెహమాన్ ధీమా వ్యక్తం చేశారు. ఈ భారీ బడ్జెట్ 'రామాయణ' తొలి భాగం నవంబరు 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

మహిళలకు మహిళలే శత్రువులా ...

మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుకు సాగుతున్నఈ రోజుల్లో, ఒకరికొకరు అండగా నిలవాల్సిన అవసరంపై మరోసారి చర్చ మొదలైంది. తోటి మహిళల విజయాన్ని చూసి సంతోషించాల్సింది పోయి, కొందరు వారి ఎదుగుదలకు అడ్డుపడుతున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా మెగా కోడలు ఉపాసన, ప్రముఖ నటి రాధిక ఆప్టే చేసిన వ్యాఖ్యలు ఈ అంశంపై ఆసక్తికరమైన చర్చకు దారితీశాయి. మహిళల మధ్య ఐక్యత, పరస్పర గౌరవం ఎంత ముఖ్యమో ఈ ఇద్దరూ తమ మాటల ద్వారా గుర్తుచేశారు. ప్రముఖ యాంకర్ సుమ నిర్వహిస్తున్న 'ఫెస్టివల్ ఫర్ జాయిస్' కార్యక్రమం ఐదో వార్షికోత్సవ వేడుకలలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉపాసన.. ఒక మహిళ సాధించిన విజయానికి మరో మహిళ కన్నీళ్లు కారణం కాకూడదని ఉపాసన పేర్కొంది



కొందరు తమ స్వార్థం కోసం ఇతరులకు అన్యాయం చేయడం వల్ల అమాయకుల జీవితాలపై కూడా ప్రభావం పడుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు తమ మధ్య ఉన్న విభేదాలను పక్కనపెట్టి, ఒకరికొకరు అండగా నిలవాలని సూచించారు. వ్యక్తిగత విజయాల కంటే మానవత్వం, ఇతరుల పట్ల చూపించే గౌరవమే ముఖ్యమని ఆమె చెప్పిన మాటలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. మహిళలు తమ విజయాల కోసం కలిసి ముందుకు సాగాలని ఉపాసన సందేశమిచ్చారు.